RNI NO:TELTEL/ 2023/89546




# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 377 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 26 మార్చి 2025 | వెల : 4/-

# ఆ నలుగురికే ఛాన్స్!



- తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్..
- ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా.. ఇందులో నాలుగు స్థానాలను భర్తీ చేయనున్నట్లు తెలుస్తున్నది.
- మైనారిటీలకు ఇవ్వాలనుకుంటే మరొకరికి అవకాశం
- ఇద్దరు రెడ్లు, ఒక బీసీ,ఒక ఎస్సీ సామాజిక వర్గం నేతకు అవకాశం
- చీఫ్ విప్ మాత్రం రెడ్డి సామాజిక వర్గం నేతకు కట్టబెట్టేయోచనలో అధిష్టానం నిర్ణయం
- ప్రస్తుతం మంత్రి పదవి రేసులో పలువురు ఎమ్మెల్యేల పేర్లు

ఢిల్లీ/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు, ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉండగా.. ఇందులో నాలుగు స్థానాలను భర్తీ చేయనున్నట్లు తెలుస్తున్నది. మైనారిటీలకు ఇవ్వాలనుకుంటే మరొకరికి అవకాశం కల్పించనుంది. ఇద్దరు రెడ్లు, ఒక బీసీ,ఒక ఎస్సీ సామాజిక వర్గం నేతకు అవకాశం కల్పించనుండగా.. చీఫ్ విప్ మాత్రం రెడ్డి సామాజిక వర్గం నేతకు కట్టబెట్టేయోచనలో అధిష్టానం నిర్ణయం తీసుకుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక - మిగతా3లో



## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంలో శ్రవణ్‌రావుకు ఊరట

### మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు

న్యూఢిల్లీ

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడు, ఓ మీడియా సంస్థ ఎండీ శ్రవణ్‌రావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయనకు మధ్యంతర రక్షణ కల్పిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ శ్రవణ్ హైకోర్టును ఆశ్రయించగా, ఈ నెల 2న ఆ పిటిషన్ తిరస్కరణకు గురైంది. దాంతో శ్రవణ్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. శ్రవణ్‌రావు తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలను వినిపించారు. తన క్లైంట్ విచారణకు సహకరిస్తారని, అందుబాటులో ఉంటారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దర్యాప్తు అధికారులు ఇప్పటి వరకు తన క్లైంట్‌ను

## ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై


# సుప్రీం అసహనం

- కౌంటర్ దాఖలు చేయడానికి ఇంకా ఎంత టైం ఇవ్వాలి
- ఇంకా ఎన్ని రోజులు గడువు ఇవ్వాలంటూ ధర్మాసనం ఆగ్రహం
- పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అని జడ్జి జస్టిస్ గవాయి చురకలు
- ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు పిటిషన్ తదుపరి విచారణ ఏప్రిల్ 2కు వాయిదా
- ఫిర్యాదులపై 4 వారాల్లో షెడ్యూల్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది



న్యూఢిల్లీ

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణలో భాగంగా ప్రతివాదులపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి ఇంకా ఎంత టైం ఇవ్వాలి, ఇంకా ఎన్ని రోజులు గడువు ఇవ్వాలంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అని జడ్జి జస్టిస్ గవాయి చురకలు అంటించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు పిటిషన్ తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. ఆ విచారణలో ప్రతివాదుల వాదనలు వినే అవకాశం ఉంది. టీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరఫున లాయర్ సుందరం వాదనలు వినిపించారు. టీఆర్ఎస్ నుంచి గెలిచి అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలో చేరారని - మిగతా3లో



## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం వెలికితీత

- ఇంజినీర్ మనోజ్‌కుమార్‌గా గుర్తింపు
- టన్నెల్ నందు సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బంది
- కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు
- అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే

అచ్చంపేట

దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నందు 33వ రోజు మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్ నందు సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ - మిగతా3లో



## జస్టిస్ వర్మ అంశంపై రాజ్యసభ చైర్మన్ అఖిలపక్ష సమావేశం

- జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వ్యవహారంపై కార్యాచరణను నిర్ణయించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు
- సభా నాయకుడు జేపీ నడ్డా, ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం హాజరు
- ఇది కచ్చితంగా చాలా తీవ్రమైన అంశం
- జస్టిస్ వర్మ వ్యవహారంపై ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీ సీజేఐ ఇప్పటికే ఏర్పాటు



## ఒకే దేశం-ఒకే ఎన్నిక.. జేపీసీ గడువు పొడిగింపు!

- పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం
- కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది.
- రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం
- ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు.



## ప్రజాప్రతినిధులు లేని పాలన ఇంకెన్నాళ్లు?

- మూడేళ్ల క్రితమే ముగిసిన బీఎంసీ కార్పొరేటర్ల పదవీకాలం
- పలుమార్లు ఎన్నికల వాయిదా... కమిషనర్ల ఆధ్వర్యంలోనే కార్యకలాపాలు
- ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ప్రతిపక్షాల మండిపాటు
- ఇంకెన్ని రోజులు ఎన్నికలు వాయిదా వేస్తారంటూ ఆగ్రహం

# దేవుళ్లని మోసం చేసిన రేవంత్‌కు రైతులను మోసం చేయడం ఓ లెక్క



- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు
- అధికారంలోకి వచ్చినా మొదటి రోజే రూ 2లక్షలు చేస్తామని చేతులెత్తేశారు.
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

మెదక్

దేవుళ్లను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి రైతులను మోసం చేయడం ఓ లెక్క' అని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అధికారంలోకి వచ్చినా మొదటి రోజే రూ 2లక్షలు చేస్తామని చేతులెత్తేశారు. దేవుళ్లను మోసం చేసిన రేవంత్‌కు రైతులను మోసం చేయడం ఓ లెక్క. రైతులతో మిత్తిలు కట్టించి రుణాలు ఇవ్వలేదు. మొదటి ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ సర్కార్ మోసం చేసింది. అన్ని వర్గాలను ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. అసెంబ్లీలో మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ముఖం చాటేసిందది. - మిగతా3లో

# ప్రజాప్రతినిధులు లేని పాలన ఇంకెన్నాళ్లు?



**ముంబై:** దేశంలోనే అత్యధిక ఆదాయాన్ని కలిగిన ముంబై మున్సిపల్ కార్పొరేషన్(బీఎంసీ)కు గత మూడేళ్లుగా ఎన్నికలు జరగలేదు. దీంతో మూడేళ్లుగా ప్రజాప్రతినిధులు లేకుండానే మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిపాలన కార్యకలాపాలు జరుగుతున్నాయి.

**రాజకీయ పరిణామాల రీత్యా...వాయిదా**

2022, మార్చి 7న మున్సిపల్ కార్పొరేటర్ల పదవీకాలం ముగిసింది. వెంటనే ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా ఎప్పటికప్పుడు మారుతున్న రాజకీయ సమీకరణాల కారణంగా వాయిదాపడుతూ వచ్చాయి. గత మూడేళ్లలో, ముంబై మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలన బాధ్యతలను మొదట ఇక్బాల్ సింగ్ చాహల్ ఆ తరువాత భూషణ్ గగ్రానీ స్వీకరించారు. ఈ మూడేళ్లలో వీరిద్దరూ మున్సిపల్ కమిషనర్లు స్వయంగా మూడు బడ్జెట్లను సమర్పించారు. ఆర్థిక సంవత్సరానికి అనుగుణంగా నగరానికి అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టారు. మున్సిపల్ ఎన్నికలు జరగకపోయినా మూడేళ్ల వ్యవధిలో రూ.6,000 కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నలిచ్చారు. ముఖ్యంగా రోడ్లు, మురుగునీటి శుద్ధి, డీశాలినేషన్ ప్రాజెక్టులు, దహిసర్%-%భయందర్ లింక్ రోడ్డులకు అనుమతులు మంజూరుచేశారు.

**ప్రభుత్వ అప్పుల పెరుగుదల....**

2024%-%25 ఆర్థిక సంవత్సరానికి మున్సిపల్ కార్పొరేషన్ అప్పులు రూ.1.90 లక్షల కోట్లుగా తేలింది. తాజా లెక్కల ప్రకారం, ఈ సంఖ్య రూ.2,32 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో, బడ్జెట్ వ్యయంపై బహిరంగ చర్చ జరగలేదు.


**కమిషనర్లు పరిపాలించడమేమిటి?**

కమిషనర్ల ఆధ్వర్యంలో బీఎంసీ పరిపాలన జరగడమేమిటంటూ విపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు లేని పాలన ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధమని, ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా కీలక నిర్ణయాలు అమలవుతున్నాయని ఆరోపిస్తున్నాయి. మున్సిపల్ పాలనలో పారదర్శకత లేదని, పెద్ద మొత్తంలో నిధులు ఖర్చవుతున్నాయని మండిపడుతున్నాయి.

**మరో 6-7 నెలల తర్వాతే!**

ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా ఎన్నికలు మరో 6-7 నెలలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. 1984లో అప్పటి కమిషనర్ డి.ఎం.సుక్తాంకర్ కార్యనిర్వాహక పాలన తర్వాత మళ్లీ 38 ఏళ్లకు ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాప్రతినిధులు లేకుండా పాలన జరుగుతోంది. అయితే ఈసారి ఇది మరింత ఎక్కువ కాలం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో నగర అభివృద్ధి, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని త్వరలో ఎన్నికలు నిర్వహించాలని పలువురు నాయకులు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఒకే దేశం-ఒకే ఎన్నిక..
# జేపీసీ గడువు పొడిగింపు..!



ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పీపీ చౌదరి లోక్‌సభలో కమిటీ పదవీకాలాన్ని పొడిగించే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా.. వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దాంతో 39 మంది సభ్యుల కమిటీలో ఓ పోస్టు ఖాళీ కావడంతో కొత్తగా సభ్యుడికి చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉందని.. జేపీసీకి బిల్లును పంపాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. కమిటీకి బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వం వహిస్తున్నారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాలా, మనీశ్ తివారీ, ప్రియాంక గాంధీ, బన్సూరి స్వరాజ్, సంబిత్ పాత్రాతో పాటు పలువురు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ కాల పరిమితి ఏప్రిల్ 4తో ముగియనున్నది. బిల్లుపై ఇంకా చర్చించాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో ఇప్పటికే న్యాయ నిపుణులతో కమిటీ చర్చలు జరిపింది. సుప్రీంకోర్టు మాజీ సీజేఐలు జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ రంజన్ గొగోయ్, ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, డిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏపీ షా కమిటీ ఎదుట హాజరైన అభిప్రాయాలను తెలిపారు.

## జడ్జి ఇంట్లో నోట్ల కట్టల కేసు
## జస్టిస్ వర్మ ఇంటికి 'సుప్రీం' కమిటీ



**ఢిల్లీ:** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంలో నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నియమించిన ముగ్గురు ప్రధాన న్యాయమూర్తుల కమిటీ ఇవాళ జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటికి వెళ్లింది. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో బయపడ్డ నోట్ల కట్టల గురించి దర్యాప్తు చేపట్టనుంది. మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం తర్వాత భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు వెలుగులోకి వచ్చాయి. దీంతో జస్టిస్ యశ్వంత్ వర్మపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే అంశంపై విచారణ చేపట్టాలని సుప్రీం కోర్టు..పలు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కమిటీని నియమించింది. ఆ కమిటీలో పంజాబ్ హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి షీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జీఎస్ సందవాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి అను శివరామన్‌లను సభ్యులుగా చేర్చింది. కాలిన నోట్ల కట్టల విలువ రూ.1.5 కోట్లు ఉంటుందని అంచనా అంటూ పలు రిపోర్టులు వెలుగులోకి వచ్చింది. దీంతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, మరో నలుగురు సీనియర్ న్యాయమూర్తుల కొలీజియం జస్టిస్ యశ్వంత్ వర్మను ఢిల్లీ హైకోర్టు నుంచి అల్హాదాబాద్ హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేసింది. నోట్ల కట్టల విషయంలో స్పష్టత వచ్చే వరకు న్యాయపరమైన పనులు కేటాయించవద్దని సుప్రీం కోర్టు.. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర ఉపాధ్యాయకు ఆదేశాలు జారీ చేసింది.

## మీరు ప్రజాధనంతో శీష్ మహల్ కట్టుకున్నారు..
## మేము మాత్రం : సీఎం రేఖా గుప్తా



ఢిల్లీలో కొత్తగా కొలువుదీరిన బీజేపీ ప్రభుత్వం ఇవాళ తన తొలి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. సీఎం రేఖా గుప్తా రూ.లక్ష కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా గత ఆప్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకుందని, ఆ డబ్బును విలాసాల కోసం ఖర్చు చేసిందని ఆరోపించారు. సీఎం అధికారిక నివాసమైన 'శీష్ మహల్' మరమ్మతుల పేరిట కేజ్రీవాల్ రూ.45 కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేశారని సీఎం ఆరోపించారు. ఢిల్లీని లండన్‌గా మారుస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకు బదులుగా ట్రాఫిక్ జామ్‌లకు నిలయంగా మార్చారని మండిపడ్డారు. అంతేకాకుండా ఎన్నో ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేశారని ధ్వజమెత్తారు. 'మీకు (ఆప్‌ను ఉద్దేశిస్తూ), మాకు (బీజేపీ) చాలా తేడా ఉంది. మీరు హామీలు ఇస్తారు. మేము వాటిని నెరవేరుస్తాము. మీరు పొరుగు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి అవినీతికి పాల్పడ్డారు. మేము కలిసికట్టుగా దేశాభివృద్ధి కోసం పని చేస్తున్నాము. మీరు శీష్ మహల్, లక్షల విలువైన బంగారు టాయిలెట్లను నిర్మించుకున్నారు. మేము పేదలకు ఇళ్లు, మరుగుదొడ్లను నిర్మిస్తాము' అని సీఎం రేఖా గుప్తా వ్యాఖ్యానించారు. ఢిల్లీని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు బీజేపీ ప్రభుత్వం యోచిస్తున్నట్లు సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు. ఇందుకోసం రూ.177 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఇందులో శీష్ మహల్ సందర్శన కూడా ఉంటుందన్నారు.

## సుపారీ తీసుకున్నారేమో?
## కునాల్ వ్యాఖ్యలపై షిండే



**ముంబై:** స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా తనపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తొలిసారి స్పందించారు. ఆయన (కునాల్) సెటైర్‌ను తాను అర్థం చేసుకోగలనని, కానీ దేనికైనా ఒక పరిమితి ఉంటుందని అన్నారు. కునాల్ వ్యాఖ్యలు చూస్తుంటే ఒకరి తరఫున సుపారి (కాంట్రాక్ట్) తీసుకుని వేరే వారి గురించి తప్పుగా మాట్లాడినట్టు కనిపిస్తోందని షిండే అన్నారు. తన మాట ఎలా ఉన్నా ఇదే వ్యక్తి ప్రధానమంత్రి పైన, సుప్రీంకోర్టు పైన, పాత్రికేయుడు అర్నాబ్ గోస్వామిపైన, మరి కొందరు పారిశ్రామికవేత్తలపై కూడా గతంలో కామెంట్లు చేశారని గుర్తుచేశారు. దీనిని భావ ప్రకటనా స్వేచ్ఛ అనరని, ఎవరి తరఫునో మాట్లాడి ఉంటారని అన్నారు. హాబిటంట్ వేదికను పార్టీ కార్యకర్తలు ధ్వంసం చేయడంతో షిండే మాట్లాడుతూ, అవతల వ్యక్తులు కూడా ఒక పద్ధతిగా వ్యవహరించాల్సి ఉంటుందని, అలాకాకుంటే ప్రతి యాక్షన్‌కు ఒక రియాక్షన్ ఉంటుందని వ్యాఖ్యానించారు. కాగా, ప్రముఖ వ్యక్తులపై జోక్స్ వేసే హక్కు తనకు ఉందని, తన కామెంట్లకు క్షమాపణ చెప్పేది లేదని కునాల్ ఇంతకుముందు వివరణ ఇచ్చారు. చట్టపరంగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయనపై నమోదైన కేసులో తమ ముందు హాజరుకావాలని ముంబై పోలీసులు కునాల్‌కు మంగళవారంనాడు నోటీసులు పంపారు. అయితే తనకు వారం రోజులు గడువు కావాలని కునాల్ పోలీసులకు రాసిన ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు.

## 'ఇది పార్లమెంట్ సాక్షిగా జరిగిన అన్యాయం'



**ఢిల్లీ :** పార్లమెంట్ లో సోమవారం అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవం జరిగితే , దానికి తనను పిలవకపోవడం అవమానమే కాకుండా, ఇది తనను గెలిపించిన ప్రజలకు జరిగిన అన్యాయమన్నారు వైఎస్సార్‌సీపీ ఎంపీ తనూజా రాణి. 'పార్లమెంట్ లో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభిస్తే దానికి నన్ను పిలవలేదు. అరకు ఎంపీగా ఉన్న నన్ను అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవానికి పిలవకపోవడం చాలా అవమానం.. మా నియోజకవర్గం ప్రజలకి జరిగిన అన్యాయం కూడా. పార్లమెంట్ లో స్టాల్ పెట్టడం గర్వించదగ్గ విషయం. అరకు గురించి పార్లమెంట్ లో గళం వినిపిస్తున్నా. అరకు స్టాల్ పెడితే అరకు ఎంపీని పిలవరా?, అరకులోని కాఫీ అందరూ రుచి చూస్తున్నారు. ఎంతో కష్ట పడి పండిస్తున్నారు. అరకు కాఫీ ఒక్కటే కాదు.. చాలా రకాలు ఉన్నాయి. వాటి అన్నింటిని ఎంపీలకు తెలిపే అవకాశం ఉండేది. అరకు దింసా నృత్యం చాలా ఫేమస్ అరకు ఎంపీనే పట్టించుకోని నేతలు ఉన్నారు. వాళ్లు ప్రజలను ఎలా చూస్తారో అర్థం అవుతుంది పార్లమెంట్ సాక్షిగా ఇలాంటి అన్యాయం జరిగింది. పార్టీలను పక్కన పెట్టి ఎంపీగా ఆహ్వానం ఇవ్వాలి. ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగింది. స్పీకర్ కు ఫిర్యాదు చేస్తాం' అని ఎంపీ తనూ.జా రాణి స్పష్టం చేశారు.

**మిమ్మల్ని ప్రజలు క్షమించరు..**

అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవానికి వైఎస్సార్‌సీపీ ఎంపీలను ఆహ్వానించకుండా టీడీపీ వారు శునకానందం పొందారని రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు మండిపడ్డారు. ప్రోటోకాల్ ఎందుకు పాటించలేదు. ఎంపీకి బ్రిచ్ ఆఫ్ ప్రివిలేజ్ ఉంటుంది. ప్రోటాకాల్ ఉల్లంఘన జరగడంపై ప్రధాని, స్పీకర్ ను ఆశ్రయించవచ్చు. మేము అణగారిన వర్గాల వారం కాబట్టి మమ్మల్ని చిన్న చూపు చూస్తున్నారు. మీరు పార్లమెంట్ లో చేసే తప్పులను ప్రజలు క్షమించరు' అని గొల్ల బాబురావు ధ్వజమెత్తారు.

## జస్టిస్ వర్మ అంశంపై
## రాజ్యసభ చైర్మన్ అఖిలపక్ష సమావేశం



**న్యూఢిల్లీ:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వ్యవహారంపై కార్యాచరణను నిర్ణయించేందుకు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు ఈ సమావేశం జరుగనుంది. రాజ్యసభలోని వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లు సమావేశంలో పాల్గొంటారు. సభా నాయకుడు జేపీ నడ్డా, ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం హాజరవుతున్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వ్యవహారంపై ధన్‌ఖడ్ మాట్లాడుతూ, ఇది కచ్చితంగా చాలా తీవ్రమైన అంశమని అన్నారు. దీనిపై కార్యచరణకు సంబంధించి ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేయమని ఖర్గే సూచించగా, జేపీ నడ్డా అంగీకరించినట్టు తెలిపారు. జస్టిస్ వర్మ వ్యవహారంలో జరుగుతున్న పరిణామాలు, తొలిసారి ఇందుకు సంబంధించిన సమాచారం సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచడం అసాధరణ విషయంగా తాము ముగ్గురం భావించినట్టు చెప్పారు. జస్టిస్ వర్మ వ్యవహారంపై ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీ సీజేఐ ఇప్పటికే ఏర్పాటు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయించింది. అయితే, ఇదంతా కుట్ర అని, ఆ నోట్ల కట్టలతో తనకు ఎలాంటి సంబంధం లేదని జస్టిస్ వర్మ చెబుతున్నారు.

# ఆ నలుగురికే ఛాన్స్!

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం మంత్రి పదవి రేసులో పలువురు ఎమ్మెల్యేల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వారిలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఇబ్రహీంపట్నం మల్‌రెడ్డి రంగారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు ఉన్నారు. అయితే, అధిష్టానం ఎవరివైపు మొగ్గుచూపితే వారికే మంత్రి పదవి ఖాయం. ఈ అంశంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక, కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు సేకరించింది. ఆ వివరాల ఆధారంగా మంత్రి పదవులు కేటాయింపు ఉంటుంది.

### రేవంత్ ఇంటికిక్యూ కడుతున్న ఆశావహులు

తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం అమోద ముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పెద్దలు మంత్రి వర్గ విస్తరణకు సానుకూల సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. తాజా మంత్రి వర్గ విస్తరణలో కనీసం నలుగురికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉన్నట్టు సమాచారం. మంత్రి పదవులతో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులను సైతం భర్తీ చేయనున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు. సీఎం రేవంత్ బృందం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశం అయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పెద్దలతో జరిగిన భేటీలో తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరికి అవకాశం కల్పించాలనే అంశాలపై చర్చించారు. దీంతో పాటు ఏప్రిల్ 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే అంతర్జాతీయ అంతర్జాతీయ సదస్సుపై సుదీర్ఘంగా చర్చించినట్లు కాంగ్రెస్ వర్గాలు వివరించాయి. హైదరాబాద్‌లో జరిగే భారత సంవిధాన్ సమావేశాలకు సుమారు 80 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.ఢిల్లీలో కాంగ్రెస్ కీలక నేతలతో జరిగిన భేటీలో తెలంగాణ మంత్రి వర్గ విస్తరణపై ఎక్కువగా చర్చ జరిగినట్లు నేతలు వివరించారు. ప్రస్తుతం తెలంగాణ మంత్రి వర్గంలో ఆరుగురి కి చోటు కల్పించేందుకు అవకాశం ఉంది. ప్రస్తుతానికి నలుగురికి అవకాశం కల్పించాలని భావిస్తున్నారు. మిగిలిన రెండు ఖాళీలను మరో సారి భర్తీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై ఇప్పటికే పలుమార్లు చర్చలు జరగడంతో కూర్పుపై ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది.

### మంత్రి వర్గంలో చోటు దక్కేది వీరికే?

2023లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి వర్గంలో చోటు కల్పిస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే మంత్రి వర్గంలో ఉండటంతో ఇద్దరికి అవకాశం ఇవ్వడంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కాంగ్రెస్‌లో చేరే సమయంలో హామీ ఇవ్వడంతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని చెబుతున్నారు.పెద్దపల్లి మాజీ ఎంపీ, చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్‌కు కూడా మంత్రి పదవి దక్కుతుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలకు ముందు పార్టీలో చేరే సమయంలో మంత్రి పదవిపై హామీ ఇచ్చినట్టు చెబుతున్నారు.నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి పేరు కూడా తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రి వర్గంలో ఎవరికి స్థానం దక్కలేదు.మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికు కూడా మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో సీఎం హామీ ఇచ్చారు. తాజా విస్తరణలో ఆయనకు కూడా చోటు దక్కుతుందని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మంత్రి వర్గంలో ఆరు ఖాళీలను భర్తీ చేస్తే ఎస్టీ, మైనార్టీవర్గాలకు చోటు దక్కనుంది.మల్రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఐలయ్య, ఆది శ్రీనివాస్, బాలూనాయక్, మురళీనాయక్, రాంచంద్రునాయక్, ప్రేమ్ సాగర్ రావు పేర్లపైన కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. డిప్యూటీ స్పీకర్‌గా లంబాడా వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు అవకాశం కల్పించనున్నారు. చీఫ్ విప్ పదవిగా ఆది శ్రీనివాస్ పేరు ప్రచారం జరుగుతోంది.


మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా

తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం కూర్పు, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చ జరిగినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. అన్ని విషయాలపై లోతుగా సమాచారం తీసుకున్నారని త్వరలో అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని ఆశి స్తున్నట్టు చెప్పారు. తమ నుంచి సమగ్ర సమాచారం తీసుకున్నారని తుది నిర్ణయం ఏఐ సీసీ తీసుకుంటుందని పీసీసీ అధ్యక్షుడు వివరించారు. తెలంగాణ మంత్రి వర్గ విస్తరణపై త్వరలో ప్రకటన ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం వెలికితీత

-మొదటిపేజీ తరువాయి

బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు.



వారికోసం కేంద్ర రాష్ట్ర సంస్థలకు చెందిన అనేక విభాగాల రెస్క్యూ సిబ్బంది రాత్రింబవళ్లు మూడు షిఫ్టులుగా అన్వేషణ చేస్తున్నారు. సహాయక చర్యలకు అనేక అడ్డంకులు వస్తున్న వాటిని అధిగమిస్తూ మృతదేహాల వెలికితీతకు శాయశక్తుల శ్రమిస్తున్నారు. 8 మందిలో 16వ రోజు గురుపత్ సింగ్ మృతదేహం లభ్యం కాగా బయటకు తీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిగిలిన ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగుతుండగా ఈ రోజు రెండో కార్మికుడి మృతదేహం కనిపించింది. మిగిలిన ఆరుగురి మృతదేహాల ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## దేవుళ్లని మోసం చేసిన రేవంత్‌కు రైతులను మోసం చేయడం ఓ లెక్క'

-మొదటిపేజీ తరువాయి

రూ 2లక్షల రుణమాఫీ మీద రైతులు కాంగ్రెస్ నేతలను నిలదీయండి. రైతుబంధు ఎగ్గొట్టింది. కరోనా కష్ట కాలంలో కూడా కేసీఆర్ రైతు బంధు అందించారు. కాంగ్రెస్ మాటలే తప్ప చేతలు లేవు. ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వడం లేదు. సర్పంచులకు, చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదు. సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా రైతుల పక్షాన నిలదీస్తాం' అని హరీష్ రావు స్పష్టం చేశారు.

## ముఖ గుర్తింపు అటెండెన్స్ ప్రక్రియ విరమించుకోవాలి

**పెద్దపల్లి :** రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో పని చేసే ఉద్యోగుల ముఖ గుర్తింపు జియో అటెండెన్స్ సిస్టమ్ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్-1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితోపాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి. రాజశేఖర్, ఎ శ్రీనివాస్, రమేష్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైద్య ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మొబైల్ ఎనేబుల్డ్ ఫేషియల్ అథెంటిఫికేషన్ అండ్ జియో ఫీల్డ్ హాజరు అమలు చేయుట కు ఉద్యోగుల వివరాల సేకరణకు విడుదల చేసిన సర్క్యులర్ వెంటనే రద్దు చేయాలని ఉద్యోగుల పక్షాన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ సిస్టం మొదటగా ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టి పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాలు, పల్లె దావఖాన, బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, పలు ఇనిస్టిట్యూషన్లలో ఈ సిస్టం అమలు

# స్పీకర్ వ్యాఖ్యలు నాకు బాధ కలిగించాయి



**హైదరాబాద్:** స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న మీరు అలా మాట్లాడటం బాధకరమన్నారు. తాను ఏం తప్పు చేశానని, మీకు ఎందుకు అలా వినాలనిపించలేదని స్పీకర్‌ను ప్రశ్నించారు. విషయంపైనే మాట్లాడానుతప్ప ఎక్కడా పరిధి దాటలేదన్నారు. అయినా తనను అలా వినబుద్ధికావడం లేదని ఎలా అంటారన్నారు. తనపై వ్యాఖ్యలను స్పీకర్ ఉపసంహరించుకోవాలన్నారు. శాసనసభలో సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. "సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంటుంది. నిన్న మీరు అన్నటువంటి మాటలు చాలా బాధాకరం. తాను మాట్లాడుతున్న సందర్భంలో సబ్జెక్టునుంచి ఎక్కడా డీవియేట్ కాలేదు. మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ సమస్యలపై మాట్లాడుతానని ముందే సమాచారం ఇచ్చాను. అవకాశం కోసం సాయంత్రం వరకు నిరీక్షించా. రాత్రి 8 గంటలకు మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించారు. రెండు నిమిషాల్లో పూర్తిచేయాలన్నారు.

తాను మాట్లాడుతుండగా.. నాకే వినబుద్ధి అవడలేదని, మీరంతా ఎలా వింటున్నారో అని మీరు అనడం నాకు చాలా బాధకలిగించింది. ఒక మహిళగా, సీనియర్ సభ్యురాలినైనా తాను ఎక్కడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. ఎందుకంటే సభలో ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు అంతా మాట్లాడినప్పటికీ.. జీరో అవర్‌లో ఒకటే సబ్జెక్ట్ మాట్లాడాలని, అసభ్య పదజాలం మనం ఉపయోగించకూడదని కొత్తగా వచ్చిన మా సభ్యులకు చెబుతాను. ఒకరికి చెప్పగలిగిన స్థాయిలో ఉన్న తనను మీరు మాట్లాడిన మాటలు చాలా బాధ కలిగించాయి. సబ్జెక్టును మించి ఒక విషయం కూడా బయటకు జరుగలేదు. అలాంటి సమయంలో మీరు మాట్లాడిన మాటలు నాకు బాధ కలించాయి. సభలో నిరసనల మధ్య తనకు సరిగా వినపడలేదని, వాకౌట్ చేసి బయటకు వెళ్లిన తర్వాత మా సభ్యులు చెప్పారు. నేను ఎప్పుడూ కూడా ఒకరితో మాటపడలేదు, ఎక్కడున్నా క్రమశిక్షణతో ఉన్నాను. తాను తప్పేంమాట్లాడానో చెప్పండి. నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడానే తప్ప మరో విషయం కాదు. మీ వ్యాఖ్యలు మంచిగనిపిస్తే రికార్డుల్లో కొనసాగించండి. లేదంటే ఉపసంహరించుకోవాలి. సభాపతిగా మా హక్కులు కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌ది. అధికార పక్షానికి నచ్చకపోతే బాగాలేదని చెప్పాలి. గతంలో కూడా మహిళలను ఉద్దేశించి ముఖ్యమంత్రి అభ్యంతరకరంగా మాట్లాడారని, అయినప్పటికీ నిలుచుని మానంగా నిరసన తెలిపాం. ఇలాంటివి మరోసారి జరగకూడదని, సభా సంప్రదాయాలకు మంచిదికాదు' అని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు లక్ష్మారెడ్డి సూచించారు. కాగా, స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలంటే తనకు ఎనేలని గౌరవం ఉందన్నారు. తనకు 8 మంది సోదరీమణులు ఉన్నారని, మహిళలను గౌరవిస్తానని చెప్పారు. 'మిమ్మల్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. తాను ఈ సీటు మీద ఉండి తమను అన్నానని అనుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు ఇరువైపుల నుంచీ రన్నింగ్ కామెంట్ వస్తున్నది. దీంతో వారు మాట్లాడేది నాకే వినబుద్ధి అవుతలేదు. మీకు వినబడుతున్నదా అని అన్నాను. మిమ్మల్ని ఉద్దేశించి అలా అనలేదు. మీ మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకుంటున్నాను.' అని చెప్పారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై సుప్రీం అసహనం

-మొదటిపేజీ తరువాయి

స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని... ఒక ఎమ్మెల్యే అయితే కాంగ్రెస్ టికెట్ మీద లోకసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని బీఆర్ఎస్ నేత పిటిషన్ పై వాదనలు వినిపించారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఏం నిర్ణయం తీసుకుంటారు, ఫిర్యాదులపై 4 వారాల్లో షెడ్యూల్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కానీ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు కూడా ఇవ్వలేదు. ధర్మాసనం జోక్యం చేసుకున్నాక నామమాత్రంగా నోటీసులిచ్చారు. మూడు వారాల్లో రిప్లై ఇవ్వాలని ఫిబ్రవరి 13వ తేదీన స్పీకర్ నోటీసులు జారీ చేశారు. నెల రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోవలేదు. మేం చేసిన ఫిర్యాదుకు ఏడాది గడుస్తున్నా స్పీకర్ షెడ్యూల్ చేయలేదు. యధేచ్ఛగా ఫిరాయింపులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుకున్న స్పీకర్ చర్యలు తీసుకోవడం లేదని' కౌశిక్ రెడ్డి పిటిషన్ పై సీనియర్ లాయర్ సుందరం వాదనలు వినిపించారు.ఫిర్యాదు వచ్చి ఎన్ని రోజులు అవుతుందని ధర్మాసనం ప్రశ్నించింది. కాలయాపన చేసే విధానాలు మానుకోవాలని, ఎమ్మెల్యేల పదవీకాలం పూర్తయ్యేవరకు కాలయాపన చేస్తారా అంటూ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ప్రతివాదులను ప్రశ్నించింది. ఇలాంటి కేసుల్లో రాజ్యాంగ ధర్మాసనాలు కొన్ని తీర్పులు ఇచ్చాయని, ఫిర్యాదులపై పలానా సమయంలో తేల్చాలని తీర్పులు చెప్పలేమని జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేమని, వాటిని కాదని ఈ అంశంలో ఎలా ముందుకు వెళ్లగలమని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం, స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి, పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రతివాదులుగా ఉన్నారు.మరోవైపు ఎమ్మెల్యేలకు గూడెం మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లకు సైతం సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల నోటీసులు జారీ చేసింది. అయితే తాము పార్టీ మారదలేదని, కొందరు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని కొందరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చుకున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నోటీసుల గడువు ముగిసినా స్పందించకపోవడంతో స్పీకర్ మార్చి 25లోపు వివరణ ఇవ్వాలని సూచించింది. కానీ ఎమ్మెల్యేలపై ఏం చర్యలు తీసుకున్నారు, పిటిషన్లపై స్పీకర్ వైఖరిపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంలో శ్రవణ్‌రావుకు ఊరట



-మొదటిపేజీ తరువాయి

ఈ కారణంగా.. మధ్యంతర రక్షణ కల్పించాలని విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది దీనికి అభ్యంతరం తెలిపారు. శ్రవణ్‌రావు పరారీలో ఉన్నారని, ఆయనపై రెడ్ కార్నర్ నోటీసు సైతం జారీ అయ్యిందని వివరించారు. ఏడాది కాలంగా ఆయన అమెరికాలో ఉన్నారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ కీలకపాత్ర పోషించారని ఆరోపించారు. ఆయనను విచారిస్తే.. కీలక సాక్ష్యాధారాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని అభిప్రాయపడ్డారు. మధ్యలో కల్పించుకున్న జస్టిస్ నాగరత్న.. "శ్రవణ్‌రావును ఈరోజు అరెస్టు చేస్తున్నారా?" అని శ్రవణ్ తరఫు న్యాయవాదిని ప్రశ్నించారు. దానికి న్యాయవాది సమాధానమిస్తూ.. ప్రస్తుతం తన క్లయింట్ అమెరికాలో ఉన్నందున అరెస్టు చేయలేదని చెప్పారు. మధ్యంతర రక్షణ కల్పిస్తే. 48 గంటల్లో భారత్‌కు వస్తారని వివరించారు. ధర్మాసనం కల్పించుకుంటూ.. మధ్యంతర రక్షణ కల్పించకపోతే శ్రవణ్ దేశానికి రారని, తొలుత ఆయనను రప్పించాలని అభిప్రాయపడింది. శ్రవణ్‌కుమార్‌పై కఠిన చర్యలు తీసుకోకూడదని పేర్కొంటూ.. మధ్యంతర రక్షణ కల్పించింది. పోలీసు విచారణకు సహకరించాలని ఆదేశించింది. వచ్చేనెల 28న ఈ కేసు మరోమారు విచారణకు వచ్చే అవకాశముంది.

## ఓయూలో ఆంక్షలపై చర్చించండి.. బీఆర్ఎస్ వాయిదా తీర్మానం

**హైదరాబాద్:** ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలపై అసెంబ్లీలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ర్యాలీలు, ధర్నాలు, నిరసనలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. దీనిపై శాసనసభలో చర్చించాలని ప్రతిపాదించింది. ఈమేరకు అసెంబ్లీ కార్యదర్శికి వాయిదా తీర్మానం అందించింది.

### ఉస్మానియా వర్సిటీపై ఉక్కుపాదం..

ఎన్నో ఉద్యమాలకు వేదికైన ఉస్మానియా యూనివర్సిటీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పోరాటాలకు ఊపిరిలూదిన విద్యార్థిలోకంపై కక్షగట్టింది. ఏకంగా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో ఆందోళనలపై ఈ నెల 15న నిషేధం విధించింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులపై ఆనాటి పాలకులు ఊరూరా ఉక్కుపాదం మోపుతున్న తరుణంలోనూ ఓయూ విద్యార్థి ఉద్యమంపై ఎలాంటి నిషేధాజ్ఞలు విధించలేదు. కానీ, నేడు 'ప్రతికూల ప్రభావం' అంటూ సాకుగా చూపి రేవంత్ సర్కారు అణచివేత చర్యలకు దిగింది. వర్సిటీలో అన్నిరకాల ధర్నాలు, నిరసన ప్రదర్శనలపై నిషేధం విధిస్తూ శనివారం ఓయూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల తర్వాత ఉస్మానియాపై ఇలాంటి నిషేధాజ్ఞలు విధించడం విపరిణామమే. వర్సిటీ అధికారుల ఈ నిర్ణయంపై విద్యార్థి సంఘాల నేతలు, విద్యావేత్తలు మండిపడుతున్నారు.

### ప్రతికూల ప్రభావం సాకుగా చూపి

ఉస్మానియా యూనివర్సిటీ, దాని విభాగాలు, కళాశాలలు, కేంద్రాలు, పరిపాలనా భవనాల్లో ఆందోళనలు, ధర్నాలు, ప్రదర్శనలు నిషేధిస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి ఈ సర్క్యులర్ జారీచేశారు. నిరసనలు యూనివర్సిటీ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపడంతోపాటు పరిపాలన, విద్యా పురోగతిని జాప్యంచేసే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో భద్రతా సమస్యలు సైతం తలెత్తాయని తెలిపారు. వర్సిటీ భవనాల్లోకి అనధికారికంగా ప్రవేశించడం, ధర్నాలు, ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించకుండా నిరోధించడం, వర్సిటీ ఉద్యోగులు, అధికారులపై అభ్యంతరకరమైన భాషను వినియోగిస్తూ దూషించడాన్ని సంపూర్ణంగా నిషేధించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన విద్యార్థులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూనివర్సిటీ విద్యార్థులకు ఏదైనా ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించడం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.

### ఆది నుంచీ ఉద్యమాల కేంద్రంగా..

ఉస్మానియా యూనివర్సిటీ ప్రారంభమైన నాటి నుంచి సమర్థమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ వచ్చింది. వందేమాతరం ఉద్యమంతోపాటు అనేక సామాజిక, రాజకీయ, ప్రజా ఉద్యమాలకు ఈ వర్సిటీ వేదికగా నిలిచింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి సైతం గుండెకాయగా నిలిచింది. అధికారంలో ఏ ప్రభుత్వాలు ఉన్నా యూనివర్సిటీల స్వయంప్రతిపత్తి, స్వేచ్ఛను దెబ్బ తీయలేదు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు వర్సిటీ గొంతు నొక్కే కుట్రలకు తెరలేపింది.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ చొరవ








**మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల**

**రాజేంద్రనగర్,మార్చి 25** మణికొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు బీఆర్ఎస్ పార్టీ తరపున కృషి చేయడం జరుగుతుందని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ చర్యలు చేపడుతుందని వెల్లడించారు.మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అంజలి గార్డెన్ వీధులలో గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణను చేపట్టారు.ప్రధానంగా లాంకో హిల్స్ సమీపంలో ఉన్న 132 కెవి సబ్ స్టేషన్ ప్రక్కన వస్తున్న టీం ఫోర్ బహుళ అంతస్తుల సముదాయం వారు సరియైన సాంకేతిక పద్ధతులు అవలంబించకుండా డ్రైనేజ్ పైప్ లైన్ వేసిన కారణంగా ఇప్పటికీ నాలుగు సార్లు రోడ్డు కుంగిపోవడం జరిగింది,ఈ విషయం గూర్చి పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ తూతూ మంత్రగా రోడ్డుపై ప్యాచ్ వర్క్ చేసి మ..మ. అనిపించుకొన్న కారణంగా మొత్తం రోడ్డంతా గుంతల మయంగా ఉందని, హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారు ఒక నిర్ణీత సమయం లేకుండా ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు వదులుతున్న కారణంగా స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారని, పుప్పాలగూడ మెయిన్ రోడ్డు నుంచి అంజలి గార్డెన్స్ మీదగా లాంకో హిల్స్ తదితర ప్రాంతాలకు వచ్చి వెళ్లే వాహనాల సంఖ్య గణనీయంగా ఉండడంతో స్థానికులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా హనుమాన్ గుడి వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకుంటోందని ఈ ట్రాఫిక్ సమస్యను అధిగమించడం కొరకు స్కూల్,ఆఫీస్ పని వేళల్లో వన్వే ట్రాఫిక్ నిర్వహించడం,స్పీడ్ బ్రేకర్లు వేయడం,భారీ వాహనాలకు అనుమతి ఇవ్వకపోవడం లాంటి చర్యల వల్ల కొంతమేర స్థానికులకు ఉపశమనం కలుగుతుందన్నారు. వారాంతపు సంత పుప్పాలగూడ మెయిన్ రోడ్ లో ఉన్న ఇండ్ల గేట్లు ముందు ఉన్న స్థలంలో తమ వ్యాపార కార్యక్రమాలు సాగిస్తున్న కారణంగా స్థానికులకు ఇళ్లలోంచి బయటికి రావాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారని,ఇళ్లుగల వారు చెత్తను పోగుచేసి వీది చివర వేయడం,ఆ చెత్త వెంట వెంటనే తీయకుండా వారంకు ఒకసారి తీయడం వలన దుర్గందంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారని,వీధి దీపాలు సరిగా వెలుగడం లేదని స్థానికులు చెబుతున్నారని,ఏ రకమైన నోటీసు గానీ సమాచారం గానీ ఇవ్వకుండా ప్రస్తుతం మార్కెట్ ధరలానుసారం ఇంటి పన్ను విపరీతంగా పెంచిన కారణంగా స్థానికులు మున్సిపాలిటీ చర్యలను విమర్శిస్తున్నట్లు తెలిపారు. అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.పరిష్కారం కోసం బిఆర్ఎస్ తరపున ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేందర్నాధ్ రెడ్డి,గోరుకంటి విఠల్, కిరణ్ యాలాల,బండమీది మల్లేష్,కందాడ ప్రవీణ్ సుమనళిని, బొడ్డు శ్రీధర్,రమణ మూర్తి తదితరులు డిమాండ్ చేశారు.

# సంస్కృతి ప్రతిరూపాలు అన్నమాచార్యుడు

దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు (మే 9, 1408 – ఫిబ్రవరి 23, 1503) తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచు కున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయ కారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్ఛ స్థితిలో ఉండగా, నారాయణ సూరి – లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యంగారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడంలో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో



విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనం దాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకు న్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకు న్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమ య్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు. అన్నమయ్య సంకీ ర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ము త్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలు గు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహు డు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వ్మాయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

# సంపాదకీయం

## అమెరికా ఆధిపత్యానికి బీటలు

ప్రపంచం మీద పెత్తనం చెలాయిస్తున్న శక్తులు తమ ప్రచార దిశను మార్చుకున్నట్టుంది. నిన్నటిదాకా అంతర్జాతీయ వాణిజ్యం మీద ఏ దేశమూ ఎటువంటి ఆంక్షలూ విధించకూడదని, ఆంక్షలు లేని వాణిజ్యం భాగస్వాము లందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు తమ తమ దేశాల ప్రయోజనాలను రక్షించుకోవడమే ప్రధానంగా మారినట్టు కనిపిస్తోంది. దానితోబాటు పాత కాలపు వలసాధిపత్య భావాలను కూడా మళ్ళీ ప్రకటిస్తున్నారు. ఈ ప్రపంచాన్ని శాసించే హక్కు తమకే ఉందన్నట్టు ప్రవర్తిస్తున్నారు. అమెరికా వివిధ దేశాలతో జరిపే వాణిజ్యంలో ఆ దేశాల నుండి దిగుమతి చేసుకునే సరుకులే ఎక్కువ. అమెరికా నుండి ఆ దేశాలకు జరిగే ఎగుమతులు తక్కువ. ఇప్పుడు ట్రంప్ అటువంటి దేశాల నుండి వచ్చే దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తున్నాడు. ఈ చర్యల్లో ఆర్థిక హేతుబద్ధత కన్నా ప్రజలను ఆకట్టుకోవడమే ప్రధానంగా కనిపిస్తోంది. గతంలో అమెరికా చాలా ఉదారంగా ఇతర దేశాల ఎడల వ్యవహరించినట్టు, దానివలన ఆ దేశాలన్నీ ప్రయోజనాలు పొందినట్టు, ఇప్పుడు అమెరికా తన స్వంత దేశపు పరిశ్రమల రక్షణకు, తన స్వంత కార్మికుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడానికి సుంకాల పెంపు తప్పదన్నట్టు ఈ నాటకం నడుస్తోంది.పెట్టుబడి ఎప్పుడూ రంగులు మారుస్తూనే వుంటుంది. నయా ఉదారవాద శకం ప్రపంచం మీద తన విధానాలను రుద్దడానికి ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్ వంటి సంస్థలను సాధనాలుగా వాడుకోవడంతో ఆవిష్కరించబడింది. ప్రపంచంలో ఎక్కడెక్కడ చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టవచ్చో, అక్కడికల్లా ప్రపంచ పెట్టుబడి తరలిపోయింది. ఎక్కడ సహజ వనరులు చౌకగా దొరుకుతాయో అక్కడ వాటిని చేజిక్కించుకుంది. ఒకదాని వెంట మరొకటిగా దేశాలు ఈ నయా ఉదారవాద పెత్తనానికి లొంగిపోయాయి. పోటీ ప్రపంచం అనే పేరుతో తమ తమ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద తమకున్న నియంత్రణను విడిచిపెట్టి, తమ పాలనా విధానాలను తామే రూపొందించుకునే హక్కును సైతం గాలికొదిలేశాయి. దిగుమతుల మీద ఆంక్షలు ఎప్పుడైతే సడలించడం జరిగిందో అప్పుడు ఆ యా దేశాల్లోకి పెద్దపెట్టున సరుకులు వచ్చిపడడం మొదలైంది. దాని వలన దేశీయ పరిశ్రమలు దెబ్బ తిన్నాయి. ఈ విధానాలకు లోబడి వ్యవహరించడానికి నిరాకరించిన చైనా వ్యూహాత్మకంగా తన స్వంత శక్తి సామర్థ్యాలను పెంచుకోవడం మీద కేంద్రీకరించింది. ప్రపంచ మార్కెట్‌లో పోటీ పడగల సామర్థ్యాన్ని పెంచుకుంది. చాలామంది ఆర్థిక వ్యాఖ్యాతలు చైనా బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందన్న వాస్తవాన్ని గుర్తిస్తున్నారు కాని అలా ఎదగడానికి కారణం చైనా నయా ఉదారవాద విధానాల చట్రంలో ఇమిడేందుకు తిరస్కరించి తన స్వంత విధానాలను అమలు చేయడమేనన్న వాస్తవాన్ని మాత్రం గుర్తించరు. ప్రస్తుతం జి–7 దేశాలు నమోదు చేస్తున్న ఆర్థిక వృద్ధిరేటు కన్నా ఎక్కువ వృద్ధిరేటుతో ఉన్న దేశాలు బ్రిక్స్ కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి. అమెరికా అగ్ర స్థానం క్రమంగా చేజారుతోంది. అందుకే దిక్కు తోచని స్థితిలో పడి గతంలో తాను ప్రవేశపెట్టిన స్వేచ్ఛా వాణిజ్య సూత్రాలను ఇప్పుడు తానే ఉల్లంఘిస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడి ప్రయోజనాల గురించి మాట్లాడుతూ వచ్చిన అమెరికా ఇప్పుడు 'జాతీయ ప్రయోజనాల' గురించి మాట్లాడుతోంది. ఎంత గొప్పగా జాతీయ ప్రయోజనాల గురించి మాట్లాడినా, అదనంగా విధించిన సుంకాల వలన అమెరికాకు దిగుమతి అయ్యే సరుకుల ధరలు పెరుగుతాయి. దానివలన అమెరికన్ పౌరులు ఎక్కువ సొమ్ము వెచ్చించాల్సి వస్తుంది. ఇంకో పక్క ఈ కొత్త సుంకాలపై అంతర్జాతీయ పెట్టుబడి ఏ విధంగా ప్రతిస్పందిస్తుందో, ఆ యా దేశాలు అమెరికాతో తమ వాణిజ్య సంబంధాలను ఏ విధంగా మార్చుకుంటారో చూడాలి. దీని పర్యవసానాలను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఏ విధంగా స్వీకరిస్తుందో అదీ చూడాలి. వాణిజ్య సంబంధాలలో పెరుగుతున్న అనిశ్చిత పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన ఉత్పత్తి, సరఫరా చెయిన్లను ఏ విధంగా దెబ్బ తీస్తాయో అది కూడా పరిశీలించాలి. ప్రస్తుతం అమెరికా, భారత్‌ల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు రానున్న కాలంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపుతాయో చూడాలి. భారతదేశానికి, అమెరికాకు నడుమ 125 బిలియన్ల డాలర్ల (12,500 కోట్ల డాలర్లు లేదా రూ.10, 79,500 కోట్లు) వాణిజ్యం సాగుతోంది. అమెరికాకు భారతదేశం ఎగుమతి చేసే సరుకులపై విధించే సగటు సుంకం ఇప్పుడు 2.8 శాతం ఉంది. అదే అమెరికా భారతదేశానికి ఎగుమతి చేసే సరుకుల మీద సగటు సుంకం 7.7 శాతం ఉంది. ఇప్పుడు అమెరికా కూడా భారతదేశం నుండి ఎగుమతి అయ్యే సరుకుల మీద 7.7 శాతానికి సుంకాన్ని పెంచనుంది. దీని వలన వివిధ రంగాలలో వివిధ రకాలుగా ప్రభావం పడుతుంది. ట్రంప్ కోరుతున్నట్టు అమెరికా నుండి మనకు దిగుమతి చేసుకునే సరుకులపై మనం సుంకాన్ని గనుక తగ్గిస్తే అప్పుడు అక్కడి నుండి ఎక్కువగా దిగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులు భారతీయ మార్కెట్ లో చౌకగా లభిస్తాయి. మన స్వదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు రేట్లు ఇంకా తగ్గిపోతాయి. అదే మనదేశం నుండి ఎగుమతి అయే సరుకులపై అమెరికా ఎక్కువ సుంకాన్ని విధిస్తే ఇక్కడి నుండి మనం పంపే ఆటో విడి భాగాలు, మాంసం తదితర ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తులు, వజ్రాలు, బంగారు ఆభరణాలు, రసాయనాలు, ఔషధాలు వంటివి మరింత ఖరీదౌతాయి. అప్పుడు వాటికి అమెరికాలో డిమాండ్ తగ్గుతుంది. ఒక తాజా అధ్యయనం ప్రకారం మన దేశం నుండి ఎగుమతి చేసే ప్రాసెస్డ్ ఫుడ్ మీద సుంకం 32.37 శాతం పెరుగుతుంది. అదే విధంగా ఆటో విడి భాగాల మీద 23.10 శాతం, వజ్రాలు, ఆభరణాల మీద 13.32 శాతం, రసాయనాలు, ఔషధాల మీద 8.63 శాతం పెరుగుతుంది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువుల మీద, లెదర్, పేపర్, గ్లాస్, ప్లాస్టిక్ వస్తువుల మీద, జౌళి, దుస్తుల మీద, యంత్రాల మీద, కంప్యూటర్ తయారీలో ఉపయోగించే ఖనిజాల మీద, వివిధ రకాల లోహాల మీద సుంకాలు పెరుగుతాయి. సుంకాలు పెరిగితే మనం ఎగుమతి చేసే సరుకుల ధరలు పెరుగుతాయి. దాని ఫలితంగా మన ఎగుమతులు తగ్గవచ్చు. మరోపక్క అమెరికా తాను భారతదేశానికి ఎగుమతి చేసే వ్యవసాయోత్పత్తుల మీద విధిస్తున్న సుంకాన్ని తగ్గించాలని పట్టుబడుతోంది. ప్రస్తుతం ఇండియా నుండి అమెరికాకు ఎగుమతి అయే వ్యవసాయోత్పత్తుల మీద అక్కడ 5.3 శాతం సుంకం పడుతోంది. అదే అమెరికా నుండి ఇండియాకు వచ్చే వ్యవసాయోత్పత్తుల మీద 37.7 శాతం సుంకం విధిస్తున్నాం. ఇప్పుడు గనుక అమెరికా కోరిన విధంగా అక్కడి నుండి వచ్చే దిగుమతులమీద సుంకాన్ని 5.3 శాతానికి తగ్గిస్తే అది మన భారతీయ రైతుల పాలిట వినాశనకరంగా మారుతుంది. అమెరికా తన వ్యవసాయ రంగానికి భారీగా సబ్సిడీలు ఇస్తోంది. అక్కడి అగ్రో–ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని గుత్తాధిపతులు ఆ సబ్సిడీలను ఉపయోగించుకుని భారతీయ మార్కెట్లను తేలికగా ఆక్రమిస్తారు. దాని ఫలితంగా ఇక్కడ ఉన్న చిన్న చిన్న రైతులు, చిన్న ఉత్పత్తిదారులు చితికిపోతారు. ఇప్పటికే వినిమయ సరుకుల ఉత్పత్తి రంగంలో దిగుమతుల దాడి ఫలితంగా దేశీయ పరిశ్రమలు దారుణంగా దెబ్బ తినిపోయాయి. ఇకపైన రైతుల పరిస్థితీ అలాగే అవుతుంది. ఏ దేశానికి ఆ దేశం తన జాతీయ అవసరాల రీత్యా, ప్రత్యేకతల రీత్యా సుంకాలను విధిస్తుంది. దానికి భిన్నంగా అగ్రరాజ్యం ప్రయోజనాల కోసం సుంకాల విధానాన్ని మార్చితే దాని ప్రతికూల ప్రభావం దేశంలోని ప్రజల మీద తీవ్రంగా పడుతుంది. ప్రతీకార చర్యలుగా సుంకాలను విధించడం, అనుమతులు లేని కార్మికులను వెనక్కి పంపివేయడం, కెనడా, గ్రీన్‌లాండ్, పనామా, గాజా భూభాగాలను స్వాధీనం చేసుకుంటామని ప్రకటించడం, పరిశోధనల మీద ఖర్చులకు కోత పెట్టడం వంటి ట్రంప్ చర్యలకు మీడియా బాగా ప్రచారం ఇస్తోంది. ఇవన్నీ తాత్కాలిక స్వభావం కలిగిన చర్యలే. వీటి వెనుక అమెరికా ఎదుర్కొంటున్న సంక్షోభపు తీవ్రతను కప్పిపుచ్చుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ నిజానికి తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి వుంది. రాబోయే రెండేళ్లలో దాని ఆర్థిక మందగమనం మరింత ఎక్కువ కానుంది. ఇప్పుడు మూడవ ప్రపంచ దేశాలతో జరుగుతున్న చర్చల పర్యవసానంగా అమెరికా వాణిజ్యం ఎంత మేరకు పుంజుకోగలదో వేచి చూడాలి. కాని ఇప్పుడు అమెరికన్ మార్కెట్‌లో నెలకొన్న మాంద్యం, దేశీయ వనరుల, పెట్టుబడుల వృద్ధి బాగా దెబ్బ తినడం చూస్తే అమెరికన్ పెత్తనానికి చివరి రోజులు దగ్గరపడ్డాయని అనిపిస్తుంది. అమెరికాలో కార్మికవర్గం నిజ వేతనాలు బాగా దెబ్బ తినిపోవడం, మరోవైపు కార్పొరేట్లు సూపర్ లాభాలకు పడగలెత్తడం వల్లే డెమాక్రాట్లు ఎన్నికల్లో ఓడిపోయారు. నిజానికి వాళ్ళ దగ్గర రిపబ్లికన్లు ప్రతిపాదించిన మితవాద ఎజెండాకు ప్రత్యామ్నాయమైన ఎజెండా అంటూ ఏదీ లేదు. ఈ రెండు పార్టీల నడుమ ఉన్న విధానపరమైన తేడా దాదాపు శూన్యం.

# ముప్పిరెడ్డిపల్లిలో విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం




## 300 మంది రోగులకు పరీక్షలు..

**రామయంపేట,మార్చి 25 (సూర్యరేఖ)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ,వివిస్టి ఇండస్ట్రీస్ తూప్రాన్ వారి సహకారంతో మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఉచిత ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది.తూప్రాన్ వివిస్టి సీనియర్ మేనేజర్ కిషోర్ కుమార్,కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపికృష్ణ, ఇండియన్ రెడ్ క్రాస్ ప్రతినిధులతో కలిసి ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు.ప్రతి సంవత్సరం తాము రెడ్ క్రాస్ సంస్థతో కలిసి కంపెనీ పరంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నా మని వారు తెలియజేశారు. గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది.రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆరోగ్య శిబిరంలను నిర్వహిస్తూ పేదలకు సేవలు అందించడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి చేరుకొని ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించింది. అంతేకాకుండా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.వైద్య బృందంలో ఐశ్వర్యారెడ్డి,రోనిత్ రెడ్డి,



డాక్టర్ తేజస్వారి,కే. అమూల్యరెడ్డి,శ్రేయ సింగ్, రమాదేవి షాదిన్ మహాదీన్, లిఖిత, సుమానియా తో పాటు పనులు డాక్టర్లు బృందం ఈ వైద్య పరీక్షల్లో సుమారు 300 వందల మందికి పైగా రోగులు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. దంత పరీక్షలు,నరాలకు సంబంధించిన కీళ్ల నొప్పులు, దగ్గు,దమ్ము రోగులను డాక్టర్ల బృందం పరిశీలించింది.ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి,మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు,కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్ రావు, దేమేయా దగిరి,మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, వంగరి కైలాసం, సభ్యులు తోట శ్రీనివాస్ గుప్తా, వి.సతీష్ రావు తో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే టీబీ నియంత్రణ సాధ్యం





**క్షయ రహిత సమాజమే లక్ష్యం..**
**యువ జ్యోతి ఆధ్వర్యంలో టీబి వరల్డ్ డే కార్యక్రమం..**
**ఆఫీసర్ భరత్ కుమార్..**
**సిద్దిపేట ఎన్వైకే సహకారంతో విజయవంతంగా కార్యక్రమం..**

**రామాయంపేట,మార్చి24(సూర్యరేఖ)** క్షయ వ్యాధిపై అవగాహనతోనే రోగి ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాప్తిని నియంత్రించగల మని రామాయంపేట మండల పి. హెచ్ఎస్ హెల్త్ ఆఫీసర్ భరత్ అన్నారు.క్షయ నివారణ అనేది సమాజంలోని అందరి బాధ్యతగా భావించాలని అన్నారు.టీబీ బాక్టీరియా సాధారణంగా దగ్గు, తుమ్ముల సమయంలో గాలిలోకి విడుదలయ్యే చిన్న బిందువుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు.టీబీ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు, మాట్లాడినప్పుడు, తుమ్మినప్పుడు, పాడినప్పుడు, నవ్వినప్పుడు వారు టీబీని వ్యాప్తి చేస్తారు. అకారణంగా బరువు తగ్గడం, నిరంతర దగ్గు, రాత్రిపూట చెమటలు పట్టడం, విపరీతమైన జ్వరం ఉన్నట్లయితే వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా ప్రత్యేకమైన వ్యాక్సిన్ తయారుచేసి మందులతో టీబీ వ్యాధిని చాలా వరకు నివారించడం జరిగిందని మండల పి. హెచ్ఎస్ హెల్త్ ఆఫీసర్ భరత్ అన్నారు. అయినా కానీ జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కరోనా లాంటి వ్యాధులు రావడానికి టీబిలాంటి వ్యాధులు ఉండడం కూడా ప్రాణాంతక వ్యాధులకు గురవుతారని అన్నారు. ముఖ్యంగా తంబాకు, పొగాకు, సిగరెట్టు, గుట్కా,పాన్ మసాలా లాంటి వాటితోనే కాకుండా దుమ్మ్ముదులి వాతావరణ కాలుష్యంలో జాగ్రత్తగా ఉండకపోవడం వల్ల ఈ వ్యాధి ఒకరు నుండి మరొకరికి సోగుతుందని, అందుకే ఈ వ్యాధిని పూర్తిగా నివారించిన తగు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులకు ధూమపానం పాన్ మసాలా గుట్కా లాంటి వాడుకున్న నివారించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ,హాస్టల్,పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుని మర్యాదపూర్వకంగా కలిసిన డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి

**ఉప్పల్,మార్చి 25 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ చిల్కానగర్ డివిజన్ శాఖకు నూతన అధ్యక్షులుగా డప్పు దత్తసాయి ఎన్నికైన సందర్భంగా బీజేపి రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డిని మంగళవారం బిజెపి చిల్కానగర్ అధ్యక్షులు డప్పు దత్తసాయి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిల్పారెడ్డి దత్తసాయిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్,బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, కంచర్ల భరత్ రెడ్డి, మడిపడిగ శ్రీనివాస్,పారుపాటి రాంరెడ్డి,కావాలి నర్సింహ్మా,తన్నీరు కొండల్ రావు,రాచకొండ శివకుమార్,పెరుమాళ్ శివకుమార్,శ్రీనివాస్ చారి, రామకృష్ణ గౌడ్,సుమన్ నాయక్,చిన్నబోయిన అనిల్,నాంపల్లి అశోక్ ప్రజాపతి,వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక డంపులు సీజ్..

**ప్రజావాణిలో ఫిర్యాదు మేరకు సీజ్ చేశామన్న మైనింగ్ అధికారులు..**
**అక్రమ ఇసుక డంపు చేస్తే కఠిన చర్యలు తప్పవు..**
**మైనింగ్ అధికారి మధు కుమార్**
**ఇసుక కుప్పలను పంచనామా చేసిన మండల ఆర్ఐ గౌస్ మొయినుద్దీన్**



**రామాయంపేట,మార్చి24(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణ పరిధిలో ఇసుకను డంపు చేసి అమ్ముతున్న ఇసుక డంప్యార్డ్లపై మంగళవారం మెదక్ జిల్లా మైనింగ్ అధికారులు దాడి చేసి అక్రమ ఇసుక కుప్పలను సీజ్ చేసినట్లు జిల్లా మైనింగ్ అధికారి ఏదీ,అసిస్టెంట్ మైనింగ్ అధికారి జువాలజిస్ట్ మధు కుమార్,లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...రామాయంపేటలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని, ప్రజావాణి లో తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు ఇసుక డంపులపై దాడి చేయగా నాలుగు డప్పుల్లో మూడు డప్పుల వద్ద అక్రమ ఇసుక లభించిందన్నారు. నాలుగో డబ్బు వద్ద ఎలాంటి ఇసుక గొప్పలు లేవని ఆయన తెలిపారు ఈ ఇసుక డంపులను రామాయంపేట మండల ఆర్ఐ గౌస్ పంచనామ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ అధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సిఏలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు..



**రామాయంపేట,మార్చి26(సూర్యరేఖ)**రామాయంపేట మండల వ్యాప్తంగా వెలుగు సిఏ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వెలుగు ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న సిఏలు మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. నేపథ్యంలో తెల్లవారుజాము నుండే సీఏలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు సీఏలకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమని సంఘీభావం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సమస్యల కోసం పోరాటం చేస్తున్న వారిని అక్రమ అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సీఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఇంటి పన్నులు చెల్లించండి - మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి..

**బెల్లంపల్లిలో ఆస్తి పన్నులపై స్పెషల్ డ్రైవ్..**
**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు**



**బెల్లంపల్లి,మార్చి25 (సూర్యరేఖ)** ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ప్రజలను కోరారు.బెల్లంపల్లిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటి పన్నుల చెల్లింపులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఇంటి పన్నులు వసూలు చేశారు.మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ...ఇప్పటి వరకు పన్నులు చెల్లించని వారు వెంటనే పన్నులు చెల్లించాలన్నారు.ప్రజలు సకాలంలో తమ ఇంటి పనులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. బెల్లంపల్లి అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు తమ మున్సిపల్ టాక్స్ సకాలంలో కట్టి మున్సిపాలిటీకి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు.నెలాఖరులోగా 100% పన్నుల వసూలుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం







## ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

**ఉప్పల్,మార్చి 25 (సూర్యరేఖ)** మీర్పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ సెయింట్ పాల్స్ పాఠశాలలో హైదరాబాద్ జలమండలి వారి సహకారంతో నిర్వహించిన ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ. నీటి సంరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. నీటిని వృథా చేయొద్దన్నారు.నీటి సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని వృథా పోకుండా నిల్వ చేసుకోవాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, కాళేశ్వరం అనే గొప్ప కట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాగు, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత కెసిఆర్ దేనని గుర్తు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నీటిని ఎలా ఉపయోగించాలి, మానవ మనుగడకు నీటి యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యము గూర్చి వ్యాసాలు వినిపించారు. పాఠశాల విద్యార్థులు డివిజన్ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.నీటి సంరక్షణపై నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జలమండలి డీజీఎం సతీష్,ఏజీఎం వేణుగోపాల్, స్థానిక నాయకులు వెంకటచారి, మల్లేష్ గౌడ్, చంద్రశేఖర్,మురళీ కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

# నిజాంపేట తైబజార్ వేలం రూ.2,21లక్షలకు కైవసం






**నిజాంపేట,మార్చి25(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో 2025- 2026 సంబంధించి తై బజార్ వేలం పాటను మంగళవారం మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ, ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేలం పాటకు గ్రామస్తులు ఏడుగురు పాల్గొనగా గ్రామస్తుడు బండారి చంద్రయ్య,వేలంలో రూ.2,21లక్షలకు తైబజార్ కైవసం చేసుకున్నాడు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధన ప్రకారం తై బజార్ వసూలు చేయాలని,ఎక్కువ వసూలు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు, వెంకట నరసింహారెడ్డి,కరోబార్ కొండల్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం

**బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్**



**తుర్కయంజాల్,మార్చి25(సూర్యరేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం హెచ్ఎండబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డిని, బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ. జిహెచ్ఎంసిలో 20 వేల లీటర్లు మంచి నీరు ప్రతి ఇంటికి ఉచితంగా సరఫరా చేస్తున్నందున మన తుర్కయంజాల్ మునిసిపాలిటీలో కూడా జీవో 211 ప్రకారం 20 వేల లీటర్లు మంచి నీరు సప్లై ఫ్రీగా చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, బిజెపి నాయకుడు బలదేవ్ రెడ్డి,ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ కొంద్రు పురుషోత్తం,సామల యూసుఫ్ రెడ్డి,బిక్షపతి,సంజీవ రెడ్డి,మైలారం బాబు, దార వెంకటేష్,సురేష్,కోలన్ రవీందర్ రెడ్డి,గుండా కృష్ణ ,సురేష్ సాగర,యటెల్లి శేఖర్ రెడ్డి,పిట్టల వంశీ, నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్,మార్చి 25 (సూర్యరేఖ)** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ హోమి జె బాబా కన్వెన్షన్ సెంటర్ ఈసీఐఎల్ లో జరిగిన చర్లపల్లి డివిజన్ కి చెందిన గడ్డం ముక్తేశ్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని ఆయనను సన్మానించారు.ఈ సందర్భగా ఎన్ఎఫ్ సి నందు ఆయన చేసిన సేవలు అభినందనీయమని తెలిపారు.పదవి విరమణ అనంతరం ప్రజా సేవలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్,రహీం,రాజిరెడ్డి, రమేష్,జై.ప్రసాద్, శ్రీశైలం,అనిల్,సంపత్,చిన్న, బాలాజీ,రఘు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు..



**రామాయంపేట,మార్చి25 (సూర్యరేఖ)** రాష్ట్రీయ కృషి వికాస యోజ,సబ్మిషన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ లో భాగంగా మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని షెడ్యూల్ కులాల,షెడ్యూల్ తెగులకు సంబంధించిన మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీపై యంత్ర పరికరాలు అందజేయడం జరుగుతుంది. రామాయంపేట మండలానికి 04 బ్యాటరీతో నడిచే చేతి పంపులు,మూడు తైవాన్ పంపులు,ఒక రోటవేటర్ షెడ్యూల్ కులాల చెందిన మహిళ రైతులకు ఒక ట్రాక్టర్ ,రెండు కల్టివేటర్లు, ఒకటి గట్టు చేసే యంత్రాలు కేటాయించబడింది. తప్పనిసరిగా మహిళా రైతులకు మాత్రమే వీరు తమ పట్టాదారు పాస్ పుస్తకం బ్యాంకు ఖాతా,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను అప్లికేషన్ ఫారంతో అందజేయాల్సి ఉంటుంది.ట్రాక్టర్ స్వయం సహాయక బృందాలు గానీ రైతు మిత్ర గ్రూపులు కానీ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మాత్రమే కేటాయించడం జరిగింది. మరిన్ని వివరాలకు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా ఇంచార్జ్ సహా వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు.

## టీఎన్ఎస్ఎఫ్ మోడల్ ఎంసెట్,నీట్ ఎంట్రెన్స్ విజేతలకు బహుమతుల ప్రధానం




**కామారెడ్డి,మార్చి25(సూర్య రేఖ)** తెలుగు నాడు విద్యార్థి సమైక్య టిఎన్ఎస్ఎఫ్ విఆర్ కె అకాడమీ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ నీట్ ప్రవేశ పరీక్షలు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని మంగళవారం ఆర్కే డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు హాజరై మాట్లాడారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని వాటిని సాధించుకోవడానికి సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు.విద్యార్థులు నిరాశ దరిచేరకూడదని కష్టపడితే ఎంతటి విజయమైన దక్కుతుందని అన్నారు.ప్రస్తుతం అన్ని రంగాల్లో పోటీ పెరిగిపోయిందని ఆ పోటీలో నిలబడాలంటే సరియైన శిక్షణ అవసరమని డాక్టర్ బాలు అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఆర్కే విద్యా సంస్థల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు.టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి సహకరించామని ఆయన అన్నారు.విద్యార్థులకు నగదు బహుమతి ప్రశంస పత్రాలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో విఆర్ కె అకాడమీ ప్రోగ్రాం ఇన్చార్జి జలిగామ శ్రీకాంత్,సమన్వయకర్త నవీన్,ఎస్ఆర్కె ప్రిన్సిపాల్ దత్తాత్రి, జూనియర్ ప్రిన్సిపాల్ నరేష్,అధ్యాపక బృందం శంకర్,మల్లేష్, ధర్మపురి శేఖర్,రంగనాయకులు మహేష్,మహేందర్,మధు,నవీన్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు రాష్ట్రమంత్రి వర్గంలో చోటు కల్పించాలి

**ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్..**





**బెల్లంపల్లి,మార్చి 25 (సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు రాష్ట్రమంత్రి వర్గంలో చోటు కల్పించి మంత్రి పదవి కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ కోరారు.గతంలో ఆయన రాష్ట్రమంత్రిగా పనిచేసిన అనుభవంతో పాటు ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఆయనకు మంత్రి పదవి ఇచ్చినట్లయితే జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని వెనుకబడిన ప్రాంతాలు కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ఆయనకు మంత్రివర్గంలో చోటు కల్పించినట్లయితే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని ఆయన ఆకాంక్షించారు. బెల్లంపల్లిలో ఏ ఎమ్మెల్యే చేయలేని పనులన్నీ మన ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్ని పర్మిషన్లతో బుగ్గ రోడ్డు, అలాగే బెల్లంపల్లి డెవలప్ కు వందల కోట్లు డెవలప్ కోసం సాంక్షన్ చేయించిన ఘనత ఎమ్మెల్యే గడ్డం వినోద్ దక్కుతుందని అలాంటి నాయకుడు మంత్రివర్గంలో ఉంటే బెల్లంపల్లితో సహా రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే విషయంలో ఢిల్లీ పెద్దలు అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బెల్లంపల్లి ఎమ్మెల్యేకు మంత్రి పదవి వచ్చేటట్టు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# జిల్లాలో రైతులను భూసర్వే పేరు మీద తప్పుదోవ పట్టిస్తున్న ప్రవేట్ సర్వేయర్లు..?

**వికారాబాద్ జిల్లాలో భూ సర్వే పెరుమీద రైతులను మోసం చేస్తున్న కొందరు వ్యక్తుల..!**
**లైసెన్స్ లేని కొందరు ప్రైవేట్ సర్వేయర్లతో ఇబ్బంది పడుతున్న రైతులు..**
**కొందరు ప్రవేట్ సర్వేయర్లు అధికారులతో కుమ్మకై భూరికార్డులు మాయం..**
**రైతులను తప్పుదోవ పాటిస్తున్న ప్రైవేట్ సర్వేయర్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి..**
**ప్రైవేట్ సర్వేయర్లపై చర్యలకు వెనకాడితే సీసీఎల్ఏ కమిషనర్ కలుస్తాం.!**



**పరిగి,మార్చి 25 (సూర్యరేఖ)** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా లైసెన్సు లేని భూ సర్వేయర్లు వచ్చీరాని జ్ఞానంతో రైతులతో చెలగాటం ఆడుతున్నారని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...భూసర్వే ప్రక్రియ,భూ హక్కులను నిర్ధారించడంలో కీలకమైనది.అయితే,ఇటీవలి కాలంలో అనధికారికంగా,లైసెన్స్ లేకుండా ప్రైవేట్ భూసర్వేయర్లు పనిచేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని ఇది భూయజమానులకు, ప్రభుత్వానికి,సంబంధిత అధికార సంస్థలకు అనేక సమస్యలను కలిగిస్తోందనీ అన్నారు.అక్రమ భూసర్వే లావాదేవీలు భూ యజమానుల అనుమతి లేకుండా కొందరు ప్రైవేట్ వ్యక్తులు సర్వేలు నిర్వహిస్తున్నారనీ, తప్పుదోవ పట్టించే రికార్డులు సృష్టించి భూ వివాదాలకు సృష్టిస్తున్నారని ఆరోపించారు.అర్హతలు లేని వ్యక్తులు సర్వే నిర్వహించడం వల్ల అనుచితమైన సర్వే ద్వారా రైతుల మధ్య తగాదాలకు తావుతీస్తున్నాయని పేర్కొన్నారు.ఈ విధానాల ద్వారా ప్రభుత్వానికి రెవెన్యూ పరంగా నష్టం కలుగుతుందని,కొందరు ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ అధికారుల అండదండలతో అక్రమంగా భూసర్వే నిర్వహిస్తున్నాని తీవ్ర విమర్శలు చేశారు కొందరు ప్రభుత్వ అధికారులతో కుమ్మకై రైతుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి తప్పుడు రికార్డులు సృష్టిస్తున్నారని,రైతులతో వసూలు చేసిన డబ్బుతో జల్సాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ సర్వేయర్లు వీరితో కుమ్మకై అధికారిక డేటాను బయటికి లీక్ చేస్తున్నారని,లైసెన్స్ లేని భూసర్వేయర్ల ద్వారా పొందిన డేటా న్యాయస్థానాల్లో అంగీకరించబడదని,అనే విషయం కొంతమంది రైతులకు తెలియక డబ్బులు వృధా చేసుకుంటున్నారని అక్రమ సర్వేలపై మండిపడ్డారు ఇకనుండి అయినా ప్రభుత్వం లైసెన్స్ పొందిన ప్రభుత్వ అధికారులచే మాత్రమే సర్వే చేయించాలని, ఆధునిక పద్ధతులను ఉపయోగించి రికార్డులను ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు.అదేవిధంగా లైసెన్స్ లేని సర్వేయర్లపై ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలనీ చెప్పుకొచ్చారు.లైసెన్స్ లేని సర్వేర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే హెచ్ఆర్ పి ఎస్ తరుపున త్వరలోనే సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్,లను కలిసి రాతపూర్వకంగా వివరిస్తామని చెప్పుకొచ్చారు.

## మార్నేని ఫణిందర్ ను సన్మానించిన ఉప్పల్ జేఏసీ ఉప్పల్ నియోజకవర్గ కమిటీ ప్రతినిధులు

**ఉప్పల్,మార్చి 25 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమకారుడు, తెలంగాణ జెఎసి ఉప్పల్ డివిజన్ మాజీ చైర్మన్ మార్నేని ఫణీంద్ర బీజేపీ ఉప్పల్ డివిజన్ ప్రెసిడెంట్ గా నియమింప బడిన శుభసందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఉప్పల్ నియోజక కమిటీ తరపున ఘనంగా సన్మానించారు.ఫణీంద్రకి ఇంత గొప్ప అవకాశం కల్పించిన బీజేపీ మహిళమోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి,మాజీ ఎంఎల్ఏ బేతి సుభాష్ రెడ్డి,లకు కృత్ణతలు తెలియజేయడం జరిగింది..ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ ఫౌండర్ నల్లా రాధాకృష్ణ, రాగిరి మోహన్ రెడ్డి,కరాటే శ్రీరామ్,ఎమ్మార్పీఎస్ అంజి,కొమ్మగల వెంకటేశ్వర్లు,బొడ్డు శివ,బైరపాక సురేందర్,మల్కారి అశోక్ బాబు,తదితరులు పాల్గొన్నారు.



## వివోఏల ముందస్తు అరెస్టులు..




**నిజాంపేట,మార్చి25(సూర్యరేఖ)**మండల కేంద్రంలో వివోఏల సమస్యల ను పరిష్కరించాలని అసెంబ్లీకి వెళ్తున్న తరుణంలో మంగళవారం నిజాంపేట పోలీసులు వివోఏలను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వివోఏల సమస్యలను పరిష్కరించేందుకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేయడం దారుణం అన్నారు.వివోఏలకు రూ.26 వేల వేతనంతో పాటు గుర్తింపు ఐడి కార్డును అందించాలన్నారు. గత ప్రభుత్వం వివోఏలను పట్టించుకున్న పాపన పోలేదని,చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇప్పుడున్న ప్రభుత్వమైన వివోఏల సమస్యలను పట్టించుకొని జీతాలను పెంచేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వివోఏల అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి రేణుక,సునీత,రామలక్ష్మి,మంగ, నాగరాణి, సుజాత,మంజుల,కవిత, రజిత,తదితరులు పాల్గొన్నారు.

## మాసపు చెరువు తూములో చేపలు మృతి..

**కమిషనర్ అమరేందర్ రెడ్డికి వినతి పత్రం..**





**తుర్కయంజాల్,మార్చి 25(సూర్యరేఖ)** మాసబ్ చెరువు తూములో చేపలు మృతి చెందడం వలన పక్కనే ఉన్న శ్రీరంగపూర్ కాలనీ,సాయినాథ్ కాలనీ వాసులకు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.చనిపోయిన చేపలను తొలగించేందుకు మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డికి కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ 23 వ వార్డు కళ్యాణ్ నాయక్,బొక్క వంశీధర్ రెడ్డి,మల్లారెడ్డి, పరమేష్, పున్న శ్రీనివాస్,నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధి పరుస్తాం..

**నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్**



**నాచారం,మార్చి 25 (సూర్యరేఖ)** నాచారం అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటిక ఇప్పటివరకు కూడా ఇలాంటి అభివృద్ధికి నోచుకో లేదు.ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు చేయడానికి అనేక కష్టాలు పడాల్సి వస్తుంది.సరైన దారి లేక పూర్తిగా పిచ్చి చెట్లతో నిండి ఎలాంటి వసతులు లేకుండా ఉన్నది.ఈ స్మశాన వాటికను అభివృద్ధి పరచాలని లోనికి వెళ్లే దారి సిమెంటు రోడ్డు వేయాలని,బర్నింగ్ ప్లాట్ఫారం ఏర్పాటు చేయాలని స్నానాల గదులు,బట్టలు మార్చుకునేందుకు గదులు,ఒక బోరు అలాగే లైట్లు ఏర్పాటు చేయాలని బుడగ జంగాల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తప్పకుండా తొందరలోనే స్మశాన వాటికకు నిధులు తీసుకొస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కె.నర్సింహా. వి.కిష్టయ్య ఎ.నరసింహ కె.శంకర్,లడ్డు,శివ రామ్,టి.కృష్ణ,వి.సుధాకర్, సి.మల్లేష్,కె.రాము,వి.శ్రీకాంత్,ఎ.రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అదనపు ఆదాయం వ్యాపకంగా తేనెటీగల పెంపకం






**భారతదేశంలో లభించే తేనే అత్యంత శ్రేష్టమైనది..**
**భవిష్యత్తులో సాధించబోయే తీపి విప్లవానికి ప్రధాన భూమిక తేనెటీగల పెంపకం..**
**తేనెటీగలు పెంపకం వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా ఎదిగితే..రైతులకు అదనపు ఆదాయం**
**మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య**

**రాజేంద్రనగర్,మార్చి 25** రైతులు తేనెటీగల పెంపకాన్ని అదనపు ఆదాయపు వ్యాపకంగా,వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా చేపట్టవచ్చని మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలోని ఉద్యాన కళాశాల వేదికగా జిల్లా స్థాయి తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హైదరాబాదులోని రాజేంద్రనగర్ లోని కూరగాయల పరిశోధన స్థానం ఆధ్వర్యంలో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం మొదలైంది.ఈ సందర్భంగా డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ... భారతదేశంలో లభించే తేనే అత్యంత శ్రేష్టమైనదని, పోషక విలువలతో పాటు ఔషధ గుణాలు ఉండటం వల్ల ఎగుమతికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. తేనెటీగలు పెంపకం వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా ఎదిగితే రైతులకు అదనపు ఆదాయం కచ్చితంగా లభిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయానికి, పర్యావరణానికి, మానవ సమాజానికి ఎక్కువగా ఉపయోగపడి ఏకైక పరిశ్రమగా తేనెటీగల పెంపకం పేరు పొందిందని గుర్తు చేశారు.భవిష్యత్తులో సాధించబోయే తీపి విప్లవానికి ప్రధాన భూమిక తేనెటీగల పెంపకం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అనేక బ్యాంకులు, ప్రభుత్వ విభాగాలు తేనెటీగల పెంపకానికి ఆర్థిక మద్దతు ఇస్తున్నాయని,లోన్లు సైతం ఏర్పాటు చేస్తున్నందు వల్ల రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని అదనపు ఆదాయం పొందాలని రైతులను కోరారు.కేవలం కుటుంబ సభ్యులతోనే తక్కువ పెట్టుబడితో సంవత్సరం అంతా ఉపాధి తేనెటీగలు పెంపకంతో సాధ్యమవుతుందని తెలిపారు.తేనెకు ఎంతకాలమైన నిలువ ఉండే సామర్థ్యం ఉంటుందని, అందువల్ల నష్టాలు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉండవని,లాభసాటి వ్యాపారానికి తేనెటీగల పెంపకం మొదటి ప్రాధాన్యత అని డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు.ఇప్పటికి తేనెటీగల పెంపకంలో అనుభవం పొందిన రైతులు, పరిశ్రమల దగ్గర రైతులకు శిక్షణ ఇప్పిస్తామని శాస్త్రవేత్త డాక్టర్ బి.ఎస్.కె.నిఖిల్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాన శిక్షణ దారులు,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ...ఆరు రోజుల కార్యక్రమం లో తేనెటీగల జాతులు, శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం,తేనె పట్టు నిర్వహణ,తేనె తీయుట విధానం, తేనెటీగల పెంపకం ద్వారా లభ్యమయ్యే ఉత్పత్తులు మార్కెటింగ్ మెలకువల గురించి శిక్షణ ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూరగాయల పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి. ఎస్.కే నిఖిల్,విస్తరణ అధికారి పోతరాజు యాదయ్య, అలాగే భూత్పూర్, పెద్దమందడి, కొత్తకోట మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులు సుమారు 30 మంది పాల్గొన్నారు.




# శివంపేట్ మండల కేంద్రంలో పి.హెచ్.సి, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలన

**శివంపేట,మార్చి 25 (సూర్యరేఖ)** ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు,వైద్య సిబ్బంది కృషి చేయాలని మెదక్ జిల్లా శివంపేట మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు.ప్రతి నెలా ప్రభుత్వ,ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాలపై వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని,వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు.పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు.ఎలా ఉన్నారు.? ఎక్కడినుండి వచ్చారు. వైద్యం అందుతున్నదా. డాక్టర్ లు వస్తున్నారా.రోజులో ఎన్ని సార్లు వస్తున్నారని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఆ సుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని,వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం మండలంలో కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు.ముందుగా విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి స్టోర్ రూమ్ లో పప్పు దినుసులు, కూరగాయలు నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని,నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థినిలకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు,సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం తరగతి గదులలో విద్యార్థినిల విద్య సామర్థ్యాలను ప్రశ్నలతో జవాబులతో పరీక్షించారు.విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందని తెలిపారు.ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు,విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు,కస్తూరిబా గాంధీ విద్యాలయ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## నేడు శంషాబాద్ ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ లో వాహనాల వేలం పాట



**రాజేంద్రనగర్,మార్చి 25** శంషాబాద్ ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ కార్యాలయం నందు ఎక్సైజ్ నేరములో పట్టుబడిన వాహనాల వేలంపాటను నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ దేవేందర్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.వివిధ ఎక్సైజ్ ప్రొహిబిషన్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం పాటను బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు.వేలం పాటలో ఏడు ద్విచక్ర వాహనాలు ఒక బొలెరో వాహనం ఉందని చెప్పారు.ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవలసిందిగా కోరారు.

## అగ్రకులాల పేదలకు రాజీవ్ యువ వికాస పథకం గంప ప్రసాద్



**కామారెడ్డి,మార్చి25(సూర్య రేఖ)** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఈ-బిసి కు యూనిట్లు మంజూరు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని కామారెడ్డి జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు 8 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గంప ప్రసాద్ తెలిపారు.ఈ పథకం ద్వారా ఏ,బి,సిలకు ప్రత్యేకంగా నిధులు ప్రభుత్వం కేటాయించనున్నారని ఆయన అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అగ్రవర్ణ పేదలకు కూడా అవకాశం కల్పించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


## పొద్దుతిరుగుడుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి..

**జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,కు వినతి పత్రాన్ని అందించిన నాయకులు..**



**నిజాంపేట,మార్చి25(సూర్యరేఖ)** భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా రైతుల పక్షాన నిజాంపేట,రామాయంపేట మండలాలకు సంబంధించి వరి వద్దు ఆరుతడి పంటలే ముద్దు అన్నట్టుగా రైతులు పొద్దుతిరుగుడు సాగు చేసుకున్నారని,రామాయంపేటలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందించారు.రైతుల పండించిన పొద్దుతిరుగు మద్దతు ధర కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్,కార్యదర్శి మైసయ్య,రాజేశ్వర్ రెడ్డి,గోపాలకృష్ణ సుభాష్ పాల్గొన్నారు.

# న్యాయవాది ఇశ్రాయేల్ కుమార్తె,భార్యకు పదవులు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలి





క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరుసలేము మత్తయ్య

**హైదరాబాద్,మార్చి 25 (సూర్యరేఖ)**న్యాయవాది ఇజ్రాయెల్ కుమార్తెకు పోలీసు జ్యుడిషియరి డిపార్మెంట్ లో ప్రభుత్వ ఉద్యోగం, అతని భార్యకు కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవి ఇచ్చి ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూషలేము మత్తయ్య డిమాండ్ చేశారు.నిందితుడు దస్తగిరి విషయంలో హైదరాబాద్ పోలీసులకు పిర్యాదు చేసినప్పటికీ, సత్వరమే స్పందించక పోలీసులు చేసిన జాప్యం, నిర్లక్ష్యానికి బలైన న్యాయవాది ఎర్రబాపు ఇశ్రాయేలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర హోం శాఖమంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని జెరూసలేం మత్తయ్య విజ్ఞప్తి చేశారు.ఇశ్రాయేలు క్రిస్టియన్ అడ్వకేట్ ఫోరమ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా క్రైస్తవ సమాజానికి న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి,చర్చిల పర్మిషన్లు,పాస్టర్ల రక్షణకు,రాజ్యాంగపర మైన హక్కులను కల్పించే విషయాలలో ఒక క్రైస్తవ న్యాయవాదిగా ఇశ్రాయేలు విశేష సేవలందించారని గుర్తు చేశారు.అటువంటి న్యాయవాదిని స్వల్ప కారణాలతో హత్య జరగడం అనుమానాస్పదంగా ఉందని,నిందితున్ని క్షుణ్ణంగా విచారించి హత్యవెనుక ఉన్న కుట్రకోణాలను లోతుగా దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూషలేము మత్తయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తుమ్మలూరులో జరిగిన ఇశ్రాయేలు భూస్థాపన ప్రార్థనలకు హాజరై,భౌతిక దేహాన్ని సందర్శించి జెరూసలెం మత్తయ్య నివాళులర్పించారు.పలువురు పాస్టర్లు జెరూషలేము మత్తయ్య అధ్యక్షులు,హైకోర్టు అడ్వకెట్ సుదీర్ చాటాల్ల,క్రైస్తవ నాయకులు సుజీవన్,తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక పై బిజెపి కార్యశాల

**కామారెడ్డి,మార్చి25(సూర్య రేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఒకే దేశం ఒకే ఎన్నిక పై భారతీయ జనతా పార్టీ దృష్టి కోణం అంశంపై మంగళవారం కామారెడ్డి జిల్లా కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలో పెద్దమ్మ కళ్యాణ మండపం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి అధ్యక్షతన వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తోట బాలరాజు హాజరై మాట్లాడారు.వార్డు సభ్యుని నుండి ప్రధానమంత్రి ఎన్నికలు దేశవ్యాప్తంగా కొన్ని రోజుల తర్వాత ఒకేసారి నిర్వహించడం ద్వారా ప్రభుత్వానికి,ప్రజలకు కోట్ల రూపాయల ఆర్థిక భారం తప్పుతుందని అన్నారు.మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో వేసిన కమిటీ కూడా జామిలి ఎన్నికల ద్వారా దేశం ఆర్థికంగా రాజకీయంగా ఎంతో ఉపయోగకరమని నివేదిక అందజేసిందని ఆయన అన్నారు.ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కొన్ని రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష నాయకులు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని,ఈ విషయంలో ప్రతి బిజెపి కార్యకర్త ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# స్వచ్ఛంద సంస్థలు తరగతి గదులు నిర్మించడం అభినందనీయం

అత్తాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో అదనపు తరగతి గదుల ప్రారంభం..

విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వసతుల కల్పన

కార్పొరేటర్ సంగీతగౌరీ శంకర్

**రాజేంద్రనగర్,మార్చి 25** విద్యా వికాసానికి ఫ్రాంక్లిన్ టెంపుల్ టెన్ తమ వంతు సహకారం అందించడం శుభపరిణామమని అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ అన్నారు. అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు తరగతి గదులు, మూత్ర శాలలు రౌండ్ టేబుల్ ఇండియా చారిటబుల్ ట్రస్ట్, ఫ్రాంక్లిన్ టెంపుల్ టెన్ ఆర్థిక సహాయంతో నిర్మించారు. నూతన నిర్మాణాలను కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్, రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పాఠశాలకు కావలసిన మరిన్ని సౌకర్యాలను అందించాలని సంస్థ సభ్యులకు సూచించారు.పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చాలా అవసరం ఉందని తెలియజేశారు. స్వచ్ఛంద సంస్థలు సర్కార్ బడుల బాగుకోసం పాటుపడటం చాలా సంతోషకరమని మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. ఒకప్పుడు తామంతా సరైన వసతులు లేని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నామని, అందుకే ఇప్పుడు చదువుకునే విద్యార్థులకు ఆ ఇబ్బందులు ఎదురు కావొద్దనే ఉద్దేశంతో సౌకర్యాల కల్పనకు తాము ముందుకు వచ్చామని ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నాగలక్ష్మి, మాక్సూద్ అహ్మద్, హర్షిత్, లోకేష్, సీతారాం లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకొని మంచి ఫలితాలు సాధిస్తే పాఠశాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు శ్రీనివాస్ సాగర్, ఆసియా భేగం,సాయి ప్రసాదరావు, రోజా రాణి, సుజాత,జ్యోతి,జాకీర బేగం,హేమలత రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి కూలీలకు డిజిటల్ బ్యాంకింగ్ సైబర్ క్రైమ్ పై అవగాహన..




**నిజాంపేట,మార్చి25(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం తాండ గ్రామంలో మంగళవారం వీడ్స్ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం హవేలీ ఘనపూర్ వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్,బ్యాంకింగ్ సేవల గురించి డిజిటల్ బ్యాంకింగ్,ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ ఉస్సేన్,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం చెందిన కౌన్సిలర్స్ కె.నరేష్ కుమార్,బి.నరేష్, టీ.వంశీ,గోపి,ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు



**ఆందోల్,మార్చి25(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం మాటూరు గ్రామం నిరుపేద కుటుంబం అయిన పాపయ్య కుటుంబానికి సీఎం సహాయనిధి రూ.60 వేల రూపాయల చెక్కును వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ సార్ ఆదేశాల మేరకు బడుగు,బలహీన వర్గాల ఆశా కిరణం నిరుపేదల పెన్నిధి ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ అందరికీ అందుబాటులో వుంటూ కల్లాకపటం లేని నాయకుడు రాయికోడ్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలాజీ,నర్సింలు,మాటూర్ గ్రామము కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్సుద్,మాజీ ఎంపిటిసి చంద్రయ్య, నాగరాజు తదితరులు పాల్గొని లబ్ధిదారుని నివాసానికి వెళ్లి చెక్కును అందజేశారు.

## రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోండి



**మంచిర్యాల,మార్చి25(సూర్య రేఖ)** జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలోని తహసిల్దార్ ల ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్,మీడియా ద్వారా కలెక్టర్ ను కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు 832 మంది ఉన్నారని,వీరికి ప్రతి 15 రోజులకు ఒకసారి రక్త మార్పిడి తప్పనిసరి అని, బ్లడ్ బ్యాంకులో రక్తం కొరత తీవ్రంగా ఉన్నందున వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు.గత వేసవి కాలంలో రెవెన్యూ శాఖ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచారని,ప్రస్తుతం వేసవి కావడం విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరుగుతుండటంతో అనేకమంది రక్తదానానికి ముందుకు రావడంలేదని,దీనిని దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని మీడియా వేదికగా కలెక్టర్ ను కోరారు.

# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ది బీఆర్ఎస్ పార్టీనా..కాంగ్రెస్ పార్టీనా..?







**అనుచరుల్లోనూ అయోమయం..**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యేవి..స్టైట్ ఫైట్ పాలిటిక్స్ కాదు..**
**స్ట్రీట్ ఫైట్ పాలిటిక్స్..!**
**స్వలాభం కోసం పార్టీ మారుతూ నియోజకవర్గం అభివృద్ధి అంటూ ప్రచారం..**
**అధికార పార్టీలో చేరి అభివృద్ధిని వదిలేసి విలువైన భూములు అమ్మేలా చేశావు..**
**మంచినీటి పేరుతో పార్టీ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు..**
**ఉప ఎన్నికలు ఎదుర్కోలేకే ఎటు తేల్చుకోలేకపోతున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**
**అటూ బీఆర్ఎస్ పార్టీకి,ఇటు కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఎమ్మెల్యే రెంటికి చెడిన నావలా స్థానిక ఎమ్మెల్యే రాజకీయం..**
**తిరిగి టీడీపీ తీర్థం పుచ్చుకోవడానికి ప్రయత్నాలంటూ ప్రచారం..**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పై తీవ్ర ఆరోపణలు చేసిన రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి 25** రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి అంటూ అధికారంలో ఉన్న పార్టీలో చేరి సొంత లాభం చూసుకున్నాడే తప్ప రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజలు నమ్మి ఓటు వేస్తే స్వలాభం కోసం అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి కొమ్ము కాస్తున్నావంటూ ఎమ్మెల్యేపై ధ్వజమెత్తారు.అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ లో చేరితే నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములను అమ్ముకునేలా చేసిన ఘనత స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌కే దక్కుతుందని ఆరోపించారు. మంగళవారం కాటేదాన్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీరును ఖండించారు. ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో తెల్చుకోలేని పరిస్థితి నెలకొందని,ఫలానా పార్టీలో చెప్పుకోలేకపోతున్నారన్నారు.ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. బీఆర్ఎస్ లో ఉన్నారా,కాంగ్రెస్ పార్టీలో ఉన్నారో తెలియని దుస్థితి నెలకొందని అన్నారు.ప్రజలు సైతం ఎమ్మెల్యే తీరుతో అయోమయానికి గురవుతున్నారన్నారు.ఆయన వెనుకున్న అనుచరులు సైతం ఏ పార్టీలో కొనసాగుతున్నారో తెలియని అయోమయస్థితిలో ఉన్నట్లు వివరించారు.ఇటివల అరాంఘర్ నుంచి ఏర్పాటు చేసిన ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం విషయంలో తనకు ఎలాంటి సమాచారం లేదని ఎమ్మెల్యే అలిగిన విషయాన్ని గుర్తు చేశారు.చీకట్లో పోయి ముసుగులో కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పుకున్నాడని,సుప్రీంకోర్టులో చుక్కెదురు అవుతుందేమోనని ఐదు రోజుల పాటు మీడియా కంట పడకుండా మలేషియా పారిపోయారని పేర్కొన్నారు.

అంతేకాకుండా ఎమ్మెల్యే కార్యకర్తలకు కాంగ్రెస్ ఖండువాలు కప్పడంతో పాటు క్యాంపు ఆఫీసుల వద్ద,ఇంటి వద్ద కాంగ్రెస్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు.ఇటివల ముఖ్యమంత్రి ఓ ప్రారంభోత్సవానికి వస్తే ఆహ్వానం అందలేదని అలిగి సమావేశానికి పోలేదని వివరించారు.దీంతో పాటు మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా సమావేశం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో జరిగినా స్థానిక ఎమ్మెల్యే పోలేదన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఉన్నావా లేవా. ఉప ఎన్నిక వస్తదని భయపడుతున్నావా అంటూ సూటిగా ప్రశ్నించారు. నియోజకవర్గంలో అనేక మార్లు గెలిచిన శాసనసభ్యునిగా గుర్తింపు ఉంది కదా ఎందుకు ఉప ఎన్నికలను ఎదుర్కోవడానికి భయపడుతున్నావు.మైనార్టీల ఓట్లపై సైతం ఆధారపడుతున్నావు కదా అంటూ ధ్వజమెత్తారు. ప్రజలకు మంచి చేసిన వాడివైతే ఎందుకు భయం పడుతున్నావని,కాంగ్రెస్ లో చేరితే చేరానని చెప్పుకోవాలని అన్నారు.ఎమ్మెల్యే తీరు చూస్తుంటే న్యాయస్థానాల కళ్లు,మీడియా కళ్లు,ప్రజల కళ్లు మూసే ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే తీరు ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే ను చూసి ప్రజలు నవ్వే పరిస్థితి వచ్చిందన్నారు.ఇంత దౌర్భాగ్య దుస్థితి ఎమ్మెల్యేకు వచ్చిందా అని ప్రశ్నిస్తున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు.టీడీపీ పార్టీ ఆంధ్ర పార్టీ అని అందులో నుంచి తప్పుకొని అభివృద్ధి కోసం బీఆర్ఎస్ లో చేరానన్నావు,స్థానికంగా భూములు అమ్మించావే తప్ప నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. నియోజకవర్గం ప్రజలకు మంచినీళ్లు అందించేందుకు కేసీఆర్ మాటిచ్చాడని చెప్పావు,అసెంబ్లీలో మాట్లాడుతూ మాకు మంచి ముఖ్యమంత్రి దొరికాడని,రెండు జంట జలాశయాలు గండిపేట్,హిమాయత్ సాగర్ ఉన్నా వాటి అవసరం లేకుండా కేసీఆర్ మంచినీళ్లు ఇస్తున్నాడని చెప్పావని గుర్తుచేశారు.కానీ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పద్మ శ్రీ హిల్స్ కాలనీలో కనీసం పైపులైన్ లేదు,వాటర్ ట్యాంక్ ఉంటే కూల్చివేశారని అన్నారు.బీజేపీ తరపున తాము ఆ కాలనీవాసులకు అండగా నిలిచామన్నారు .కాలనీవాసులతో కలిసి 3 గంటలు ధర్నా చేస్తే అధికారులు కదిలారని వివరించారు.టీడీపీ నుంచి బీఆర్ఎస్ లో చేరి అక్కడ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న నాయకులను అణిచివేశావు.పార్టీ పదవులు రాకుండా నీ వెంట వచ్చిన వారికే న్యాయం చేశావు.నామినేటెడ్ పదవులు రాకుండా చేశావని మండిపడ్డారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి నీ వెంట వచ్చిన వారికే నామినేటెడ్ పదవులు,పార్టీ పదవులు ఇప్పించుకుంటున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వల్ల ఎమ్మెల్సీ పదవులు రావాల్సిన సిద్దేశ్వర్ కు రాకుండా అడ్డుకున్నావు,నీ నియోజకవర్గం నుంచి ఎవరు ఎదగకుండా శిఖండి రాజకీయాలు చేస్తున్నాయని తీవ్రంగా ఆరోపించారు.వేల ఎకరాలను నియోజకవర్గం స్థాయిలో దోచుకున్నావు,కాంగ్రెస్ పార్టీలోకి పోకపోతే నీ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని సీఎం సోదరులు అడ్డుకుంటారని భయపడి కాంగ్రెస్‌లో చేరావన్నారు.కాంగ్రెస్ పార్టీలో నిన్ను పట్టించుకునే వారు ఎవరు లేరని,ఇటివల సీఎం రేవంత్ రెడ్డి అన్నదమ్ములతోనూ విభేదాలు వచ్చాయని తెలుస్తుందన్నారు. అప్పటి నుంచి పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తున్నట్లు సమాచారం అందుతుందన్నారు.సీఎం కూడా నిన్ను దగ్గరకు రానివ్వడం లేదు,బీఆర్ ఎస్ వారు రానివ్వడంలేదని,తిరిగి టీడీపీలో జాయిన్ కావాలని చూస్తున్నట్లు సమాచారం అందుతుందన్నారు. బీఆర్ఎస్,కాంగ్రెస్ లు తనను పట్టించుకోవడం లేదని అసంతృప్తిని ఎమ్మెల్యే వెళ్లగక్కుతున్నట్లు సమాచారం తెలుస్తుందన్నారు. ఎమ్మెల్యే మీద ఆయనకు విశ్వాసం ఉంటే పార్టీ మారినట్లు ఒప్పుకోవాలని,ప్రజలు ఆయన వెంట ఉంటే మళ్లీ గెలుస్తావంటూ హితువు పలికారు.బీఆర్ఎస్ నుంచి టికెట్ తెచ్చుకొని 2018 ఎన్నికల్లో నీ అనుచరుడు గణేష్ గుప్తకు కాంగ్రెస్ టికెట్ ఇప్పించుకొని గెలిచావని,2023 లోనీ మిత్రుడైన ఇంకో వ్యక్తికి కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఇప్పించుకుని అప్పుడు గెలిచావని,నీది నిమజమైన గెలుపు కాదన్నారు.స్టైట్ ఫైట్ పాలిటిక్స్ నువ్వు చేయడం లేదని..స్ట్రీట్ ఫైట్ పాలిటిక్స్ చేస్తున్నావంటూ విమర్శించారు.కాంగ్రెస్ లో మంత్రి పదవి ఇస్తామంటే పార్టీ మారాడని ఆయన అనుచరులు చెబుతున్నారని,మంత్రివర్గ విస్తరణలో కనీసం పరిశీలనలో కూడా స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ లేకపోవడం విచారకరమన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు ప్రజలే తగిన బుద్ది చెప్పడం ఖాయమని అన్నారు.ఈ సమావేశంలో మైలార్ దేవులపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఆడికే జనార్ధన్,జోగి రవి పాండు యాదవ్,ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి, నవారు మురళీధర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుతో మత సామరస్యం





**బీఆర్ ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి**

**మణికొండ,మార్చి 25** ఇఫ్తార్ విందులతో మత సామరస్యం వెల్లివిరుస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,యువ నాయకుడు కార్తీక్ రెడ్డి అన్నారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీ రోడ్డు నంబర్ 4లో గల కమ్యూనిటీ హాల్లో ఫాజిల్,ఆమీర్,మొజాహిద్,ల ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జరుపుకున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, లక్ష్మీనారాయ ణ, తాజుద్దీన్,బీఆర్ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్,గుట్ట మీది నరేందర్, రూపారెడ్డి, అందె లక్ష్మణ్ రావు,ముత్తంగి లక్ష్మయ్య, ఏర్పుల శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, ఉపేందర్నాథ్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి,బుద్దోలు బాబు, మాల్యాద్రి నాయుడు, దిలీప్,కిరణ్ యాలాల, జై,సుమనళిని, సుమన్, బొడ్డు శ్రీధర్,షేక్ ఆరిఫ్ మహమ్మద్, శ్రీనివాస్ చారి,తిరుపతి,యాలాల బెన్నీ, హరి రేఖ, తిరుపతి, చందు,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

### న్యాయవాదుల కోర్టు బహిష్కరణ..




**రాజేంద్రనగర్,మార్చి 25** సంతోష్ నగర్ – న్యూమారుతినగర్ కాలనీలో న్యాయవాది ఇజ్రాయిల్ పై పాశవికంగా దాడి చేసి హత్య చేసిన హంతకున్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లును తెలంగాణ శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం విధులను బహిష్కరించి ధర్నా,నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...న్యాయవాదులపై జరిగే దాడులను అరికట్టేందుకు న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని వెంటనే తీసుకు రావాలని డిమాండ్ చేశారు.న్యాయవాదుల ప్రొటెక్షన్ బిల్లును తెలంగాణ శాసన సభ సమావేశాల్లో ప్రవేశపెట్టలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాదగిరి.రామకృష్ణ గౌడ్,బిఎన్ చారి,సుధాకర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, సిద్ధేశ్వర్, మంక్యం, ఫిరోజాన్ తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధం

**బెల్లంపల్లి టు టౌన్ ఎస్సై మహేందర్**



**బెల్లంపల్లి, మార్చి25(సూర్యరేఖ)** బెల్లంపల్లి సోమవారం సాయంత్రం పెట్రోలింగ్ చేస్తుండగా బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టకరియా నగర్ లో బహిరంగంగా మద్యం సేవిస్తున్న రాని సమాచారం మేరకు తనకి చేయగా ఏడుగురు పట్టు పడ్డారని,వారిపై కేసులు నమోదు చేసి అనంతరం కౌన్సెలింగ్ చేయడం జరిగింది.బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం మద్యపానం సేవించడం చట్ట విరుద్ధమని,నిబంధనలు ఎవరైనా పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్సై మహేందర్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకాన్ని మహిళా రైతులు సద్వినియోగం చేసుకోండి

**మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి**



**మందమర్రి,మార్చి25(సూర్యరేఖ)** రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకాన్ని మండలంలోని మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని కిరణ్మయి కోరారు.మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ..కృషి వికాస్ యోజన పథకం వ్యవసాయ యాంత్రీకరణ ఉప మిషన్ క్రింద అర్హులైన మహిళా రైతులకు బ్యాటరీ,చేతి పిచికారీ పంపులు జనరల్-3, ఎస్టి- 1,పవర్ స్ప్రేయర్లు జనరల్-3,ఎస్టి-1,రోటావేటర్లు జనరల్-2,ట్రాక్టర్ పనిముట్లు జనరల్-2 మంజూరయ్యాయని తెలిపారు.ఇవి కేవలం మహిళా రైతులకు మాత్రమే మంజూరయ్యాయని,సబ్సిడీ తదితర పూర్తి వివరాలకు మండల వ్యవసాయ అధికారి,విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు.

# వైభవంగా శివాలయ ఆశ్రమ వార్షికోత్సవం






- ఆధ్యాత్మిక బాటలో నడవాలి...
- శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి..

**కొల్చారం,మార్చి 25(సూర్యరేఖ)** ఆంజనేయ స్వామికి లక్ష తమలార్చన,మినపవడల నివేదన పరమాత్ముని తరించాలంటే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన కలిగి ఉన్నప్పుడే భగవంతుని చేరుకోగలుగుతామని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో మంగళవారం శివాలయ ఆశ్రమ 5వ వార్షికోత్సవ సందర్భంగా హాజరైన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో గ్రామ పురోహితులు కోలాచాల శ్రీనివాస్ శర్మ వేద మంత్రోత్సాహరణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు 108 ఒక వంద ఎనిమిది లీటర్ల ఆవు పాలతో శివాలయంలోని శివలింగానికి పాలాతో అభిషేకం చేశారు.లక్ష తమలపాకులతో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ 1000 మినప వడలతో ఆంజనేయ స్వామికి నివేదన చేశారు. ఈ సందర్భంగా స్వామివారు ప్రసంగిస్తూ లోకకళ్యాణార్థమే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పరమాత్ముని సేవలో నిరంతరం ఉండాలని వివరించారు.ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మిక బాటలో నడిపించాలన్నదే ఆకాంక్ష అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ మహాత్కార్యంలో భక్తులు, ప్రజలు పాల్గొనిఅభిషేకం, ఆంజనేయస్వామికి సామూహికంగా తమలార్చనలు చేశారు.ఆలయ ప్రాంగణమంతా శివ నామస్మరణతో మారు మ్రోగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ,భజన మండలి సభ్యులు సంఘమేశ్వర్, పాండు రంగా చారి,వీరేశం, వెంకటరమణ రాజిరెడ్డి,ప్రభాకర్, ఆంజనేయులు, ఆరు గౌండ శ్రీధర్, మురళీధర్, రాజగౌడ్, ఆంజనేయులు, చిన్న రాములు, దశరత్, చెన్నయ్య సంతోష్, రఘు,బొజ్జ వీరేశం,సంజీవ్ రావు, సిద్దిరాములు, సంతోష్, నాగేందర్, ఆనంద్, రామానుజం, బాలరాజు, అంజయ్య, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# సబ్ కా సాత్..సబ్ కా వికాస్..అని చెప్పే కేంద్ర నినాదంలో దళితులు ఎక్కడ..?

**దళితులకు న్యాయం,సమగ్ర అభివృద్ధి జరగాలి**
**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**




**మందమర్రి,మార్చి25(సూర్యరేఖ)** సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అని చెప్పిన కేంద్ర ప్రభుత్వ నినాదంలో దళితులు లేరని,దళితులకు న్యాయం,సమగ్ర అభివృద్ధి జరగాలని అదే నిజమైన వికాస్ కావాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.ఆర్థిక బిల్లుపై సోమవారం పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ తరపున వంశీ కృష్ణ మాట్లాడుతూ..దళితులకు జరుగుతున్న అన్యాయాలు,వాటాపై పార్లమెంట్ సమావేశాల్లో ఘాటుగా ప్రశ్నించారు.సబ్‌కా వికాస్ అని చెప్పిన కేంద్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించామన్న హామీ ఇచ్చినప్పటికీ,అసలు ఈ బడ్జెట్‌లో ఆ నిధులు ఎక్కడ కేటాయించారని ప్రశ్నించారు.దళితుల అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోంది,మా హక్కైన వాటా ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ప్రభుత్వం దళితుల విద్యా,ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించాలి, సామాజిక అన్యాయాల నుండి రక్షించాలి కానీ ఈ బడ్జెట్‌లో సంక్షేమ నిధుల కేటాయింపు కేవలం 1,65 లక్షల కోట్లు ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.25% మాత్రమే,కానీ దళితులు దేశ జనాభాలో 16% ఉన్నారని,మాకు తగిన వాటా ఎందుకు ఇవ్వడం లేదని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా దళిత వ్యాపారులకు ప్రత్యేక పన్ను రాయితీలు,విద్యా,ఉపాధి అవకాశాల పెంపు, సాంకేతిక అభివృద్ధి,పరిశ్రమల విస్తరణ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు.కర్ణాటక,తెలంగాణలో దళిత సమాజానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలని,ఎస్సీ కాలనీల అభివృద్ధి,గృహ నిర్మాణం మెరుగుపరచాలని, తెలంగాణ దేశ జిడిపిలో 36% కంటే ఎక్కువ వాటా ఇస్తుంటే,కేవలం 15% నిధులు మాత్రమే తిరిగి రావడం అన్యాయం అని కేంద్రాన్ని నిలదీశారు.బీజేపీ కుంభమేళాకు రైళ్లు కేటాయించిన విధంగా పెద్దపల్లి నుండి తిరుపతి,శబరిమలైకి ప్రయాణికులకు ప్రత్యేక రైలు కల్పించాలని పెద్దపల్లిలో బిపిఓ కేంద్రం ఏర్పాటు చేయాలని, చెన్నూరులో టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు, ఎన్‌టీపీసీ,సింగరేణి విస్తరణతో కొత్త ఉద్యోగాలు కల్పించాలని,ధర్మపురి,రామగిరి దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని, దళితుల కోసం కోల్డ్ స్టోరేజ్,గిడ్డంగి సదుపాయాలు అందించాలని పెద్దపల్లి, మంచిర్యాల రైల్వే స్టేషన్ లు అభివృద్ధి చేయాలని, తెలంగాణకు, అలాగే పెద్దపల్లికి తగిన నిధుల కేటాయింపులు జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## చీమ్నపూర్ లో ఎల్లమ్మ తల్లి ఆట ఆడుతున్న నాటక మండలి సభ్యులు



**ఆందోల్,మార్చి25(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం రాయికోడ్ ఎక్స్ రోడ్ చిమ్నపూరులో ఎల్లమ్మతల్లి ఆటకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆట పాటలతో భక్తి పరవశ్యంతో కొనసాగిన ఆటను భక్తులు ఆసక్తిగా తిలకించారు.వేశధారణకు బహుమతులు బహుకరించడం,అలాగే అట నేర్పిన పంతులు నల్లంపల్లి విట్టల్ కు టబ్ల పంతులు పరమేష్ కు,హార్మోనియం పంతులు మారుతీ బహుకరించారు.అలాగే ప్రతి రోజు నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ఆటను తిలకించారు.వచ్చిన ప్రతి ఒక్కరికి ఏ ఒక్క చిన్న సమస్య రాకుండా అన్ని ఏర్పాట్లు చేసారు ఎస్సై నారాయణ భక్తులకు ఏ ఒక్కచిన్న సంఘటన జరుగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.సీనియర్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జంగి ఒగ్గు విట్టల్ ప్రతి ఆటకు హాజరై తన అందరినీ కలుపుకొని పోతు ఆటను కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సతీష్ పాటిల్,తాజా మాజీ సర్పంచ్ రాధికా సతీష్ లు దగ్గరుండి భక్తులకు ఏ చిన్న సమస్య రాకుంట పర్యవేక్షిస్తున్నారు.డాబా హెూటల్ యజమాని యాద గౌడ్,నాటక మండలి సభ్యులకు సీనియర్ పాత్రికేయులు ఒగ్గు విట్టల్,సూర్య రేఖ జర్నలిస్ట్ శేఖర్ హస్నాబాద్ లకు వారితో పాటు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దలు మల్లప్ప,నాగ్వర్ రామన్న,ఎల్లమ్మ తల్లి నాటక బృందం సభ్యులు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు,భారీగా హాజరై ఆసక్తిగా తిలకించారు.వచ్చిన ప్రతి ఒక్కరికి నాటక మండలి సభ్యులు రాంరెడ్డి,మొగుళ్ళురెడ్డి,యస్ మల్లన్న,శంకర్ దన్నెట్టి రాములు,చిరంజీవి,మెకానిక్ రాజు నడిమిదొడ్డి బాబన్న,జంగిపాండు వడ్లశంకర్,గొల్లసురేష్,విట్టల్ రెడ్డి,అవుటి అశోక్,పాండు ఆటను తిలకించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ముస్లింలంతా ఏకమై బిజెపికి బుద్ధి చెప్పాలి..

**దేశంలో అందరికీ రిజర్వేషన్లు వర్తించినప్పుడు ముస్లింలకు ఎందుకు వర్తించదు..**
**బిజెపి ముస్లింలపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలి..**
**ముస్లింలు సహనాన్ని పాటిస్తున్నారని వారి సహనాన్ని పరీక్షించకూడదు..**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మార్చి 25(సూర్యరేఖ)** దేశాన్ని పరిపాలించడం అంటే కుల మతాల మధ్య చిచ్చు పెట్టడం కాదని,దేశంలో ఉన్న వివిధ కులాలను అన్ని వర్గాలను వారికి స్వచ్ఛతో జీవితం గడపనివ్వడమే నిజమైన పాలన అని జాను జాగో ముస్లిం డెవలప్మెంట్ కేంద్ర కమిటీ సభ్యుడు జమీర్అహ్మద్ తెలిపారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అనవసరంగా ముస్లిం వర్గంపై కక్ష కట్టిందని,వారు ఎలాంటి చట్టాలు చేసిన ముస్లింలకు వ్యతిరేకంగా ఇబ్బందికరమైనటువంటి చట్టాలను తీసుకువస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ భూమి ముస్లింలకు చెందుతుందని,అనవసరంగా ముస్లింల రిజర్వేషన్ పైన వక్ఫ భూముల పైన పెత్తనం చెలాయించడం అది వారి బుద్ధిహీనతకు నిదర్శనంగా భావించాలని అన్నారు. ముస్లింలు ఓపికతో ఉంటున్నారని వారి సహనాన్ని పరీక్షించవద్దని,మేము మా హక్కుల గురించి తిరగబడితే మోడీ ప్రభుత్వం మంటగలిసిపోతుందని ఆయన తెలిపారు.బిజెపి పాలనలో వచ్చినప్పటినుండి ఏదో ఒకచోట మత ఘర్షణలు బడుగు బలహీన వర్గాల పైన దాడులు ఏదో ఈ దేశాన్ని మేమే సృష్టించాము అనే స్థాయిలో బిజెపి నాయకులు తెలివి తక్కువ మాటలు మాట్లాడడం జరుగుతుందని తీవ్రంగా విమర్శించారు.వీరు ప్రవర్తన ఇలాగే కొనసాగితే భారతదేశ మల్ల కల్లోలమవుతుందని,ప్రజల పాలనను పట్టించుకోని బిజెపి నోట్ల మార్పిడి కరోనా వైరస్ తో ఇబ్బందులు మత ఘర్షణలు గత పది సంవత్సరాల నుండి ఇదే కొనసాగుతుందన్నారు.ఈ ప్రభుత్వ హయాంలో ఎవరు బాగుపడ్డ దాఖలాలు లేవు కాబట్టి ప్రతి ముస్లిం తమ హక్కుల సంరక్షణకై పోరాటానికే సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు.

## 14 ఏళ్లుగా పెండింగ్‌లోనే ఘట్కేసర్ ఫ్లై ఓవర్ ఎట్టకేలకు నిధులు మంజూరు

**హైదరాబాద్ :** గత 14 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఘట్కేసర్ ఫ్లై ఓవర్ పనులు ఇకపై శరవేగంగా ముందుకు సాగనున్నాయి. అయితే, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని డిప్యూటీ సీఎంకు మాజీ మంత్రి మల్లారెడ్డి వినతిపత్రం సమర్పించారు. అయితే, మల్లారెడ్డి వినతిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు దీంతో మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది

**హైదరాబాద్ :** డీలిమిటేషన్ పై స్పందించిన తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నేత వీహెచ్ డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు. అన్ని రాజకీయ పక్షాలు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా సంఘీభావం ప్రకటించాలన్న వీహెచ్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నియోజకవర్గాల పునర్విభజన డీలిమిటేషన్ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో ఇటీవల చెన్నైలో వివిధ రాజకీయ పక్షాలతో అఖిలపక్ష సమావేశం కూడా జరిగింది. డీలిమిటేషన్‌ను మరో 25 ఏళ్లు స్తంభింపజేయాలని దక్షిణాది రాష్ట్రాల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే ఉత్తరాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య గణనీయంగా పెరిగి, దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గే ప్రమాదం ఉందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ఎవరికీ నష్టం జరగని రీతిలో శాస్త్రీయ విధానం కనుగొనే వరకు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై తాజాగా తెలంగాణకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు వి. హనుమంతరావు స్పందించారు. దేశంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహించబోయే డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పక్షాలు సంఘీభావం ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎంఫార్మసీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులు

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఫార్మసీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాలల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని చెప్పారు.ఈ రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 29వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో వచ్చే నెల 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 29వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్లో చూసుకోవచ్చని సూచించారు.


## యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలి



**కరీంనగర్ :** కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు సమకూర్చాలి.రైతులకు అవగాహన కల్పించాలి.యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులను కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కొనుగోళ్ల కమిటీ సభ్యులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ధాన్యం పూర్తిగా పరిపక్వతకు వచ్చిన తర్వాతనే హార్వెస్ట్ చేసేలా రైతులకు, హార్వెస్టింగ్ మిషన్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కోతలకు సంబంధించి రెవెన్యూ గ్రామాల వారీగా నిర్దిష్ట ప్రణాళిక ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకపు యంత్రాలు, తేమను కొలిచే యంత్రాలు, గన్ని సంచులు, తార్పాలీన్ కవర్లు వంటివి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పుడు ఉన్న ప్యాడి క్లీనర్ లతో పాటు మరో 15 ప్యాడి క్లీనర్ లను కొనుగోలు చేయాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు తర్వాత వెన్ వెంటనే వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. రైతుకు సకాలంలో సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకాల ధాన్యాలు వేరువేరు ప్రదేశాల్లో ఉండేలా చూడాలని సూచించారు. ఎండాకాలం దృశ్య రైతులకు నీడ, తాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని తెలిపారు. సిబ్బంది కొనుగోలు రిజిస్టర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. తేమ యంత్రాన్ని నీడలోనే ఉండేలా చూడాలని సూచించారు.

# ‘ఓ భామ అయ్యో రామ’ టీజర్ విడుదల

సుహాస్, మాళవిక మనోజ్ జంటగా రామ్ గోదల తెరకెక్కిస్తున్న చిత్రం ‘ఓ భామ అయ్యో రామ’. హరీశ్ నల్ల నిర్మాత. తాజాగా ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రబృందం సినిమా విశేషాలు ముచ్చటించింది. సుహాస్ మాట్లాడుతూ, ‘దీని స్టోరీ చాలా బాగుంటుంది. సెకండ్ హాఫ్‌లో ట్విస్ట్ అందరినీ ఆకట్టుకుంటుంది. భావోద్వేగాలు ఉన్నాయి. ఈ స్టోరీని అందరూ ఎంజాయ్ చేస్తారు’ అన్నారు. దర్శకుడు రామ్ మాట్లాడుతూ ‘ఇందులో హీరో పేరు రామ్.. హీరోయిన్ పేరు సత్య. నా రియల్ లైఫ్‌లో జరిగిన కొన్ని సంఘటనలు ఇందులో కొన్ని ఉన్నాయి. కథ రాసుకునేటప్పుడే సుహాస్ హీరో అయితే బాగుందని అనుకున్నాను. ఈ పాత్రకు ఆయన సరిపోతారు. కథ బాగుంటే తెలుగు ఆడియన్స్ ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ సినిమాను కూడా ఆదరిస్తారు’ అన్నారు. నిర్మాత హరీశ్ మాట్లాడుతూ ‘ఒక సినిమా తెరకెక్కిస్తున్నప్పుడే అది హిట్ అవుతుందా లేదా అని అర్థమవుతుంది. ఇది అలాంటి సినిమానే. అందుకే దీని కోసం ఎక్కడా రాజీ పడకుండా ఖర్చుపెట్టాం’ అన్నారు. హీరోయిన్ మాళవిక మనోజ్ మాట్లాడుతూ ‘నా పాత్ర పేరు సత్యభామ. ఇలాంటి సినిమాలో ఇప్పటి వరకూ నటించలేదు. టాలీవుడ్ ఇండస్ట్రీ చాలా పెద్దది. గొప్ప సినిమాలు ఇక్కడి నుంచే వస్తున్నాయి’ అని చెప్పారు.








# పాపం.. నాని కష్టం మాములుగా లేదు.. మధ్యాహ్నం సమయంలో వర్కవుట్స్

నేచురల్ స్టార్ నాని ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాడు. తన టాలెంట్‌తోనే స్టార్ హీరోగా ఎదిగాడు. ఇప్పుడు నిర్మాతగాను సత్తా చాటుతున్నాడు. అయితే నానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. తన ఫిజిక్‌ని కాపాడుకునేందుకు నాని ఎంత కష్టపడతాడు అనే విషయం ఇప్పుడు నెట్టింట తెగ హల్చల్ చేస్తుంది. తాజాగా హీరో నాని డైట్ గురించి ఫిట్‌నెస్ క్రియేటర్ అండ్ కోచ్ అయిన విశ్వ భరత్ కొన్ని ఆసక్తికర విషయాలు తెలియజేశారు. ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ నాని ప్రతి రోజు కూడా 12.30 గంటలకి నిద్రలేచి ఒంటి గంటకి వర్కౌట్లు మొదలుపెడతారు. అనంతరం 300-400%ఎత్రీ% ఫ్రూట్ జ్యూస్ తీసుకుంటారు. ఆ జ్యూస్‌లో కొద్దిగా ఉప్పు కలుపుకుంటారు. ఆ తర్వాత పలు సప్లిమెంటరీలు తీసుకుంటారు. నాలుగు గంటల సమయంలో సాధారణ తెలుగు భోజనం చేస్తారు. ఇందులో 60 గ్రాముల రా రైస్, టమాటా లేదా తోటకూరతో కలిపి వండిన 50 గ్రాముల పప్పు, చిక్కుడుకాయ, బీరకాయ, బెండకాయ ఇలా కూరగాయలతో వండిన ఓ కూర, 150 గ్రాముల చికెన్, ఇంకా ఎగ్స్ వంటివి ఉంటాయని తెలిపారు. ఇలా భోజనం తీసుకోవడం వలన 800-900 గ్రాముల క్యాలరీస్, 60-70 గ్రాముల ప్రొటీన్ వస్తుంది. ఇక రాత్రి 9 గంటల సమయంలో ఓ ఫ్రూట్ బౌల్ లేదా 200 గ్రాముల చికెన్, ఫిష్ తీసుకుంటారు. రోజంతా హైడ్రేట్‌గా ఉండేందుకు సుమారు 4లీటర్ల నీళ్లు తాగుతారు అని చెప్పుకొచ్చారు విశ్వ భరత్. అయితే విశ్వ చెప్పిన మాటలని బట్టి చూస్తుంటే నాని ఎక్కువగా రాత్రి షూటింగ్స్‌లో పాల్గొంటారని, ఉదయం అంతా పడుకొని మధ్యాహ్నం నిద్ర లేచి వర్కవుట్స్ చేస్తారని అర్థమవుతుంది. నాని తీసుకునే డైట్ బాగుంది కానీ వేళాపాళా లేకుండా నిద్రలేవడం, తినడం మాత్రం అంత పర్‌ఫెక్ట్ అనిపించడం లేదని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే నాని సమర్పణలో రూపొందిన కోర్ట్ చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక నాని ప్రధాన పాత్రలో ది ప్యారడైజ్ చిత్రం రూపొందుతుండగా, ఇది నాని కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా మారుతుందని కొందరు భావిస్తున్నారు. మరోవైపు హిట్ 3 కూడా చేస్తున్నాడు నాని.




# ‘బ్యూటీ’ భామ నీలఖికి యంగ్ సెన్సేషన్ అవార్డు

బ్యూటీ’ అనే చిత్రంతో నీలఖి త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమాను గీతా సుబ్రమణ్యం, ‘హలో వరల్డ్’ ఫేమ్ వర్ధన్ దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య హీరోగా, నీలఖి హీరోయిన్‌గా నటించారు. నీలఖి తెలుగు సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టకముందే ఒడిశాలో తన ప్రతిభను చాటుకున్నారు. ఒడిశాలోని ప్రముఖ ఛానెల్ తరంగ్ టీవీ నిర్వహించిన ‘తరంగ్ సినీ ఉత్సవ్’ కార్యక్రమంలో ‘యంగ్ సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ - డెబ్యూ ఫీమేల్’ విభాగంలో నీలఖి అవార్డును గెలుచుకున్నారు. తెలుగు ప్రేక్షకులను కూడా తన నటనతో ఆకట్టుకుంటారని ‘బ్యూటీ’ టీమ్ గట్టి విశ్వాసంతో ఉంది. ఇప్పటికే విడుదలైన ‘బ్యూటీ’ సినిమా పోస్టర్లు, టీజర్‌లో నీలఖి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె నటనలో భావోద్వేగాలను అద్భుతంగా పండించారని టీమ్ గతంలోనే వెల్లడించింది. ‘బ్యూటీ’ చిత్రంతో నీలఖి తెలుగు సినిమా పరిశ్రమలోకి ఘనంగా అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా త్వరలో థియేటర్లలో విడుదల కానుంది. వానరా సెల్యులాయిడ్ బ్యానర్‌పై మారుతి టీమ్‌తో కలిసి జీ స్టూడియోస్ సమర్పిస్తోన్న ఈ చిత్రానికి అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

# ప్రభాస్ హీరోయిన్‌కు ‘తెలుగు’ క్లాసులు



సినిమాల్లో అనుకున్నంతగా సక్సెస్ కాకపోయినా సోషల్ మీడియాలో సూపర్ పాపులారిటీ ఉన్న అందాల భామల్లో మాళవిక మోహనన్ ఒకరు. ఉత్తరాదికి దిశా పటాని ఎలాగో దక్షిణాదికి మాళవిక అలా అని చెప్పొచ్చు. హాట్ హాట్ ఫొటో షూట్లతో కుర్రకారుకు కిర్రెక్కిస్తూ మిలియన్ల కొద్దీ ఫాలోవర్లను సంపాదించుకుంది మాళవిక. కానీ ఆమె కోరుకున్న బ్లాక్ బస్టర్ సక్సెస్ మాత్రం ఇంకా దక్కలేదు. ఇప్పటిదాకా ఆమె నటించిన చిత్రాలు నిరాశనే మిగిల్చాయి. ఈ స్థితిలో తన ఆశలన్నీ ప్రభాస్ మూవీ ‘రాజా సాబ్’ మీదే ఉన్నాయి. ఈ సినిమా తన కెరీర్‌కు గేమ్ చేంజర్ అవుతుందని ఆమె ఆశిస్తోంది. ఇందులో మాళవిక సొంతంగా డబ్బింగ్ కూడా చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఆమె తెలుగు క్లాసులు కూడా తీసుకుంటోందట. ఓ ఇంటర్వ్యూలో మాళవిక మాట్లాడుతూ.. ఏ ఇండస్ట్రీలో నటించినా ఆ భాష నేర్చుకుంటే మెరుగ్గా నటించడానికి అవకాశముంటుందని చెప్పింది. అందులోనూ తెలుగు ఇండస్ట్రీ ఎంతో ఎదిగిపోయిందని.. బాలీవుడ్‌తో సమానమైన ఇండస్ట్రీ అదని.. అలాంటపుడు ఆ భాష నేర్చుకుని నటిస్తే మంచిది కదా అని ఆమె వ్యాఖ్యానించింది. అందుకే తెలుగు క్లాసులు తీసుకుని ఆ భాష మీద పట్టు సంపాదిస్తున్నట్లు చెప్పింది. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. అతను చాలా రిజర్వ్డ్ పర్సన్ అని.. తన చుట్టూ ఉన్న తక్కువ మందితో మాత్రమే మాట్లాడతాడని మాళవిక వ్యాఖ్యానించింది. ప్రభాస్ వ్యక్తిగా చాలా మంచి వాడని.. తనతో పని చేయడం మంచి అనుభవమని తెలిపింది.




# డేవిడ్ వార్నర్‌కి తెలుగు క్లాసులు చెప్పిన నితిన్, శ్రీలీల..

ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు క్లాసులు తీసుకున్నారు నటులు నితిన్, శ్రీలీల. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా చిత్రం ‘రాబిన్‌హుడ్’ ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మువీ మేకర్స్ నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్, తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముఖ్య అతిథిగా వచ్చి సినిమా విజయవంతం కావాలని కోరుకోవడంతో పాటు తెలుగులో మాట్లాడి అందరిని అలరించారు. అయితే డేవిడ్ తెలుగులో మాట్లాడటానికి నితిన్, శ్రీలీల ఏ విధంగా సాయం చేశారో చూపిస్తూ.. ఒక ఫన్నీ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు నేర్చుకుంటున్న డేవిడ్ వీడియోను మీరు చూసేయండి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,